19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం బాపట్ల

గురువారం 13 నవంబరు 2025 పేజీలు 8







## నిర్లక్ష్యంగా ఉంటే కుదరదు

- వెలిగొండ ప్రాజెక్టు పనుల్లో వేగం పుంజుకోవాలి
- గడువులోగా వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలి
- ప్రకాశం జిల్లాకు వెలిగొండ ప్రాణవాయువు
- నిరంతరం ప్రాజెక్టు పనుల పురోగతిని పర్యవేక్షిస్తా
- రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు
- వెలిగొండ ప్రాజెక్టు పనులను ఎమ్మెల్యేలు కందుల, ముత్తుముల, ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌తో కలిసి పరిశీలన
- డివాటరింగ్ పనులు, గండ్లు పూడ్చివేత
- నతనడకపై మంత్రి ఆగ్రహం
- గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులు, ఏజెన్సీలకు మంత్రి నిమ్మల హెచ్చరిక

దోర్నాల, మేజర్‌న్యూస్ : వారం రోజుల వ్యవధిలోనే రెండో సారి వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇటీవలే మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ఫీడర్ కెనాల్, పడిన గండ్లు, జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను ఇరిగేషన్ నిపుణుల బృందంతో కలసి మంత్రి నిమ్మల బుధవారం పరిశీలించారు. తను వచ్చి వారం రోజులైనా యుద్ధ ప్రాతిపదికన చేయాల్సిన డివాటరింగ్ పనులు, గండ్లు పూడ్చివేత పూర్తి కాకపోవటంతో 'ఇలా అయితే ఎలా అంటూ అసహనం వ్యక్తం చేశారు. అత్యంత వెనుకబడిన, ఫ్లోరైడ్ బాధిత ప్రకాశం జిల్లా ప్రజలకు న్యాయం చేయాలంటే వెలిగొండ ప్రాజెక్టు పూర్తితోనే సాధ్యమవుతుందన్నారు. ఈ ప్రాజెక్టు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి చిరకాల స్వప్నం అన్నారు. 1996లో ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్టుకు భూమి పూజ జరిగింది అన్నారు. మూడు దశాబ్దాలు గడుస్తున్నా ఈ ప్రాజెక్టు పూర్తి కాకపోవడం పట్ల ఆయన అనేక సందర్భాల్లో ఆవేదన చెందారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆయన ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి 2026లో ఎట్టి పరిస్థితుల్లోనూ

మిగతా 8లో

## అర్హులందరికీ సొంతిల్లు

- కూటమితోనే సొంతింటి కల సాకారం కూటమి లక్ష్యం
- అర్హులందరూ ఇల్లు నిర్మించుకునేలా ప్రభుత్వం చర్యలు
- కేశవరాజు కుంటలో గృహ ప్రవేశాల వేడుకలో కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సొంత ఇంటితో ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవం లభిస్తుందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. అందుకే అర్హులందరికీ సొంత ఇల్లు నిర్మించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2024 జూన్ రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిచేసిన మూడు లక్షల ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమం బుధవారం చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ఒంగోలు నగరంలోని కేశవరాజు కుంట ప్రాంతంలో హౌసింగ్ అధికారులు నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, నగర మేయర్ గంగాడ సుజాత, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 7372 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, వీటి లబ్ధిదారులకు రూ.17.77 కోట్ల

మిగతా 6లో



8 లో...

## ఘనంగా మాగుంట రాఘవరెడ్డి పుట్టినరోజు

- కేకు కట్ చేసిన బెజవాడ సురేష్‌రెడ్డి
- వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ
- అన్నా క్యాంటీన్లలో పేదలకు భోజనం



## పేదల సొంతింటి కల సాకారం

### లబ్ధిదారుల గృహ ప్రవేశాల ప్రారంభంలో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య

బాపట్ల, మేజర్‌న్యూస్: పేదల సొంతింటి కల సాకారమైందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) పథకంలో మన ఇల్లు మన గౌరవంలో భాగంగా బుధవారం చీరాల 1వ వార్డు 300 కాలనీలో గృహ లబ్ధిదారులకు గృహ ప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య లబ్ధిదారులకు గృహ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరాలలో పేదల సొంతింటి కల సాకారమవుతున్న రోజుగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ప్రతి ఒక్క పేద కుటుంబానికి సొంతిల్లు ఉండాలనే మహానేత ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం



మిగతా 6లో

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### టిడిపి మండల నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో దామచర్ల సత్య

కొండపి, మేజర్‌న్యూస్: కొండేపి నియోజక వర్గంలో నూతనంగా ఎన్నికైన నటువంటి మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్, అన్ని పార్టీ విభాగాల కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం బుధవారం కొండేపిలోని కామేపల్లి రోడ్డులో గల శ్రీ సీతారామ కళ్యాణ మంటపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షులు టంగుటూరు మండలం చదలవాడ చంద్రశేఖర్ సింగరాయకొండ మండలం మించల




బ్రహ్మయ్య, జరుగుమల్లి మండలం పోకూరి రవీంద్ర బాబు, పొన్నలూరు

మిగతా 6లో

# అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు: అనగాని శివప్రసాద్

రేపల్లె, మేజర్‌న్యూస్: అంకిత భావంతో పనిచేసే ప్రతి ఉద్యోగిని ఆ ప్రాంతవాసులు చిరకాలం గుర్తుంచుకుంటారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. బుధవారం చంద్రమౌళి పార్క్ లో ఏర్పాటు చేసిన పట్టణంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్ర రావు వీడ్కోలు అభినందన సభలో అనగాని మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య మెరుగుదలకు ఆకురాతి చేసిన కృషిని పట్టణ ప్రజలు నిరంతరం గుర్తుంచుకుంటారని అని తెలిపారు. మండల తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్ ఆకురాతి అని కొనియాడారు.పారిశుద్ధ్యం మెరుగుపరచడంలో తనదైన శైలిలో మున్సిపల్ కార్మికులచే పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ చేస్తూ సానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్ర రావు కృషి అభినందనీయమన్నారు. మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు మాట్లాడుతూ విధినిర్వహణలో రామచంద్ర రావు ఇన్స్పెక్టర్గా అంకితభావంతో పనిచేసి రేపల్లె పట్టణ





అభివృద్ధికి తోడ్పడ్డారని తనకు చేదోడు వాదోడుగా ఉంటూ పారిశుధ్యం పట్టణంలో మెరుగుపరచడంలో రామచంద్రరావు వృత్తి ధర్మంలో తన వంతు పట్టణ ప్రజలకు సేవలు అందించారన్నారు.చైతన్య వేదిక కన్వీనర్ కొండపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రామచంద్రరావు ఉద్యోగానికి పూర్వము జర్నలిస్టుగా10 సంవత్సరాలు విధులు నిర్వహించి క్రమశిక్షణ, పై అధికారులు ఎడల, రాజకీయ నాయకులతో మెలిగే విధివిధానాలు వారి ఉద్యోగానికి ఎంతగానో దోహద పడిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పారిశుధ్య అధికారిగా అనతి కాలంలోనే పట్నంలో పారిశుద్యాన్ని మెరుగుపరచడంలో రామచంద్ర రావు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే ప్రజల మన్ననలు పొందారన్నారు. పట్టణంలో ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పరిసరాలు పరిశుభ్రత లక్ష్యంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో సభలో సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తూ విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఘనంగా రామచంద్రరావు ఆయన సతీమణి రమాదేవి లను మున్సిపల్ సచివాలయాల సిబ్బంది మున్సిపల్ ఉద్యోగులు, మున్సిపల్ చైర్మన్ కట్ట మంగ సుబ్బారావు, వైస్ చైర్మన్లు ప్రశాంత్ కుమార్, విశ్వనాథ గుప్తా, కౌన్సిలర్లు, కో - ఆప్షన్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## మాజీ సైనికుల పిల్లలకు ఆర్థిక సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: వికలాంగులైన మాజీ సైనికుల పిల్లలకు ప్రతి నెలా సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు అన్నారు. కర్లపాలెం మండలం పాత నందాయపాలెం గ్రామానికి చెందిన మాజీ సైనికుడు చీరాల నాగేంద్ర రెడ్డి కుమారుడు శశి కిరణ్ రెడ్డి 90 శాతం అంగవైకల్య ధృవీకరణ పత్రాలతో బాధపడుతూ ఇంటికే పరిమితమవ్వగా, విషయం తెలుసు కున్న రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు వికలాంగుడైన మాజీ సైనికుని కుమారునికి ఆర్థిక సహాయం కోసం గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారిని గుణ శీలాకు విషయాన్ని తెలియ జేయగా, పాతనందాయపాలెం గ్రామా నికి తన సిబ్బందితో సహా వచ్చి పత్రాలను పరిశీలించారు.తగు ఆర్థిక సహాయం ప్రతి నెలా రూ 2500/వచ్చే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ శీలాకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి గుణ శీలా మాట్లాడుతూ అంగవైకల్యం కలిగిన మాజీ సైనికుల పిల్లల గురించి తెలియ జేస్తే వెంటనే పరిశీలించి సహాయం చేసే దిశగా తగు చర్యలు తీసుకుంటామని తెలియ జేశారు.ం ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసు సూపరింటెండెంట్ ఆనందరావు, సుబ్రహ్మణ్యం, రాజేష్ మొదలగు కార్యాలయ సిబ్బంది,ఏపిఆర్ఎంఎస్ఎస్ రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు ,ఎంకె రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## మేరీ మట్టి మేరా దేశ్ దేశభక్తి సందేశం



వేటపాలెం, మేజర్‌న్యూస్: బండ్ల బాపయ్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో "మేరీ మట్టి మేరా దేశ్" కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించబడింది. 23 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సిసి (చీరాల) ఆధ్వర్యంలో కేడేట్లు, అధికారులు కలిసి వందేమాతరం 150 సంవత్సరాల వసంతోత్సవాలు సందర్భంగా దేశభక్తి ర్యాలీని చేపట్టారు. ర్యాలీ బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాల నుండి ప్రారంభమై స్థానిక పోలీస్ స్టేషన్, గర్ల్స్ హైస్కూల్ మీదుగా గడియార స్తంభం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కేడేట్లు మాన వహారంగా ఏర్పడి దేశభక్తిని ప్రబోధిస్తూ "భారత మాతకి జయ్", "వందే మాతరం" నినా దాలతో పట్టణమంతా దేశభక్తి ఉత్సాహాన్ని నిం పారు.కళాశాల ప్రిన్సిపాల్ ములకల గంగాధర్ రావు మాట్లాడుతూ, 'సమకాలీన సమాజంలో ప్రజలందరూ ఒక్కటే అనే భావనను పెంపొం దించేందుకు, జాతీయ ఐక్యతను బలోపేతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వందే మాతరం గీత 150 సంవత్సరాల వసంతోత్స వాల్లో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి" అన్నారు.ఈ కార్యక్రమంలో 23 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సిసి (చీరాల) సుబేదార్ భల్బీర్ సింగ్, హవల్దార్ నారాయణ జన, హవల్దార్ టిల్ కుమార్ లీ, కళాశాల ప్రిన్సిపాల్ ములకల గంగాధర్ రావు, హైస్కూల్ మరియు కళాశాల ఎన్‌సిసి అధికారులు పాల్గొ న్నారు. అనంతరం విద్యార్థులకు అల్పాహారం అందజేశారు.



## హెల్మెట్, సీటు బెల్టు తప్పనిసరి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనం నడిపేవాళ్ళు హెల్మెట్,కారు నడిపే డ్రైవర్ తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని ఎస్సై రవీంద్ర అన్నారు.కర్లపాలెం బాపట్ల జాతీయ రహదారిలో వాహన తనిఖీ బుధవారం నిర్వహించారు.వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. పత్రాలు లేని వహణదారు వారికి అపరాధ రుసుం విధించారు.ప్రతి రోజు వాహనాల తనిఖీ ఉంటుందన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయరాదని వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పాఠశాలలో రికార్డులను పరిశీలించిన అకాడమిక్ ఫోరం ఫర్ సభ్యులు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులందరూ పాఠశాలలకు సంబంధించిన రికార్డులను పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉంచుకోవాలని నిజాంపట్నం మండల విద్యాశాఖ అధికారి జి .శేషగోపాలం అన్నారు. మంగళ, బుధవారం నాడు మండలంలోని ఏజీకి పేట, శివపురం, అడవుల దీవి, హెచ్ డబ్ల్యు, వీరంకి వారి పాలెం, పాఠశాలలలో మండల అకాడమీ ఫోరం సభ్యులు పాఠశాలలను సందర్శించారు. పాఠశాలలలోని రికార్డులను బోధన సామాగ్రిని పరిశీలించారు. పై పాఠశాలల్లో సందర్శనం అనంతరం అకాడమిక్ ఫోరం సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం మండల విద్యాశాఖ అధికారి జి. శేషగోపాలం, ఫోరం సభ్యులు ఓ .వెంకటేశ్వరరావు, సిహెచ్. బాబయ్య, డి. హరిబాబు, శివరామకృష్ణ, పాల్గొన్నారు.

## 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథపాలకుడు అహ్మద్ షరీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14న ప్రారంభోత్సవం, బాలల దినోత్సవం కార్యక్రమం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమకారుల గురించి ప్రశంగాలు,17న కవి సమ్మే ళనం కార్యక్రమం,18న విద్యార్థిని ,విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ క్రీడలు వివిధ పోటీలు,19న మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు పోటీల నిర్వహణ, 20న వారోత్సవ ముగింపు వేడుకలు, విజేతలకు బహుమతుల ప్రదానం కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు.



## జమ్ములపాలెంను ఆదర్శ గ్రామంగా నిలపాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జమ్ముల పాలెం గ్రామంలో నూటికి నూరు శాతం పన్నులు వసూలు చేసి ఆదర్శ గ్రామంగా నిలపాలని జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారి ముప్పూరి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన జమ్ములపాలెం గ్రామ పంచాయతీని సందర్శించారు. అనంతరం ఆయన సిబ్బందితో మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఇంటి పనులు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. పన్ను చెల్లింపులు క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్లైన్లోనే చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. సిబ్బందికి టార్గెట్ ప్రకారం సచివాలయం వారిగా టీములను విభజించి ఇంటి పన్ను వసూలు కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రతి సిబ్బంది గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి పన్ను చెల్లింపు ప్రాముఖ్యతను వివరించి శానిటేషన్ సంబంధించి సైడ్ కాలంలోని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో రామ సుబ్బారావు, సచివాలయం సిబ్బంది సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




## తాళ్లపాలెంలో స్వామిత్వ గ్రామసభ

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అనంతవరం పంచాయతీ పరిధిలో గల తాళ్లపాలెం గ్రామంలో బుధవారం సామెత ఫేస్ టు-11 సంబంధించిన ప్రత్యేక గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారి ముప్పూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. గ్రామంలో 107 పిపిఎంలకు గాను 52 పిపిఎం చదివి వినిపించి ఆమోదించడమైనది. మిగతా పిపిఎంలు డిప్యూటీ ఎంపీడీవో రామ సుబ్బారావు ఆధ్వర్యంలో గ్రామ సభ కొనసాగింది. ఈ సందర్భంగా డిపిఓ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పిపిఎంల కొలతల విషయంలో అభ్యంతరాలను అనగ్జర్ -3లో అనుకూలతఅనగ్జర్ -2లో రిజిస్టర్ నందు నమోదు చేయవలెనని, ప్రత్యేక గ్రామసభలను సంబంధించిన ఫోటోలను, రిజిస్టర్లను, వీడియోలను భద్రపరుచుకొనవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల పాటి శివరామరాజు, ఉప సర్పంచ్ కసుకుర్తి భాస్కర్, ఇన్చార్జి ఎంపీడీవో రామ సుబ్బారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## జలజీవన్ పనులు పరిశీలించిన సొసైటీచైర్మన్ వెంకటరెడ్డి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు పంచాయతీ ఎస్టీకాలనీ నందు జలజీవన్ మిషన్ కింద చేపడుతున్న తాగునీటి పైపులైన్ పనులను బుధవారం మండల సొసైటీచైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా జలజీవన్ మిషన్ పనులు నాణ్యతాయుతంగా చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాలని గుత్తేదారులకు సూచించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌళికవసతులు కల్పించడానికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి తాగునీరు, రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపి ఎస్టీకాలనీలోని ప్రజలకు ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సహకారంతో అవసరమైన అన్నివసతులు కల్పనకు ప్రత్యేకకృషి చేస్తానని తెలిపారు.

# అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు

మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలలో నిర్మించుచున్న అక్రమ కట్టడములపై కఠిన చర్యలు తీసుకోనవల సినదిగా డైరెక్టర్, టౌన్ & కంట్రీ ప్లానింగ్, మంగళగిరి ఆదేశాలలో భాగముగా చీమకుర్తి పుర పాలక సంఘం ఆదేశముల మేరకు స్థానిక ఇసుక వాగు సెంటర్ ప్రాంతంలో రెండవ అంతస్తులో అనుమతులు లేకుండా పిల్లర్ల నిర్మాణం చేయుటను గుర్తించి మంగళవారం పట్టణ ప్రణాళిక సిబ్బంది సదరు పిల్లర్లను తొలగించారు. అదేవిధంగా స్థానిక గాంధీనగర్ 2వ లైన్‌లో స్టిల్ట్ ఫ్లోర్‌లో గదుల నిర్మాణం చేయుటను గుర్తించి బుధవారం సదరు



గోడలను పట్టణ ప్రణాళిక సిబ్బందిచే తొలగించారు.

ఈ అక్రమ నిర్మాణాల తొలగింపులలో టిపిఒసి హెచ్ శారద, వార్డు ప్లానింగ్&రెగ్యులేషన్ సెక్ర టరీలు పాల్గొన్నారు. కావున చీమకుర్తి పుర పాలక సంఘ పరిధిలోని ప్రజలు పట్టణ పరిధిలో నిర్మాణం చేయదల చిన వారు ముందుగా ఆన్‌లైన్ ఏపిడిపి ఎంఎస్ పోర్టల్ నందు స్వీయ ధృవీకరణపత్రం సమర్పించి భవన నిర్మాణ అనుమతులు పొంది, నిభందనలకు లోబడి నిర్మాణం చేసుకోనవలసి నదిగా తెలియజేశారు. లేనియెడల సదరు అక్రమ నిర్మాణాలను, డీవియేషన్ భాగాలను చట్ట ప్రకారం తొలగించబడుననని మున్సిపల్ కమిషనర్ వైరామకృష్ణ తెలిపారు.



## నల్లబర్లీ పొగాకు సాగు చేయవద్దు

దర్శి, మేజర్‌న్యూస్: గ్రామాల్లోని రైతులు నల్ల బర్లి పొగాకు సాగు చేయవద్దని వ్యవసాయ అధికారి కే రాధ రైతులను కోరారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం తూర్పు వెంకటాపురం, లంకోజనపల్లి గ్రామాలలో బుధవారం నిర్వహించారు. ఏఓ రాధ మాట్లాడుతూ నల్ల బర్లీ పొగాకు సాగు చేయకూడదని, చట్ట రీత్యా నేరం అని, తెల్ల బర్లీ పొగాకు సాగు చేసినా గుర్తింపు పొందిన కంపెనీలచే అగ్రిమెంటు తీసుకొని మాత్రమే సాగు చేయాలని, లేకపోతే అమ్మకాల సమయంలో ఇబ్బందులు పడవలసి వస్తుందని తెలిపారు. వరిలో కాండం తొలుచు పురుగు, అగ్గి తెగులు ఉందని, సస్య రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎలు సుధాకర్, హర్ష వర్ధన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాసితులకు న్యాయం చేయాలి: ఆర్డీవోను కోరిన రైతులు



పంగులూరు, మేజర్ న్యూస్: గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మించడం వలన తమకు జీవనాధారమైన పంట భూములను కోల్పోతున్నామని, రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎకరాకు 50 లక్షల రూపాయల నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడుని రైతులు కోరారు. బెంగళూరు విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాసితుల అభ్యంతరాలు తీసుకునేందుకు చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు మంగళవారం ముప్పవరం గ్రామంలోని గ్రామపంచాయతీ దగ్గర రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ రెండో విడత 1.58 ఎకరాలకు నోటిఫికేషన్ విడుదల చేశామని, ఇందులో భూములు కోల్పోయిన రైతులు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, తరతరాల నుండి తమకు జీవనాధారం ఈ భూమిలేనని, ఇప్పుడు ఈ భూములు కోల్పోవడం వలన తమ జీవనాధారం పోతుందని, అందువలన ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరారు. అనంతరం ఆర్డీఓ రైతుల దగ్గర నుండి అభ్యంతరాలను స్వీకరించారు. ముప్పవరం గ్రామస్తులు మాట్లాడుతూ, హైవే పక్కన సాయిబాబా గుడి దగ్గర నుండి ఫ్లైఓవర్ వరకు సర్వీస్ రోడ్లో వర్షం కురిసినప్పుడు నీరు నిలబడి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, వాహనాలు వెళ్ళటానికి కూడా ఇబ్బందిగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా గ్రామంలోని శివాలయం దగ్గర కూడా వర్షం కురిస్తే నీరు మొత్తం వచ్చి చేరుతుందని, గుడి దగ్గరికి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని తెలిపారు. ఈ రెండు ప్రదేశాలను ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, తాసిల్దార్ సింగారావు పరిశీలించారు. ఈ సమావేశంలో ఎన్ హెచ్ ఐఏ ఈ హాసన్, నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు, గరిమిడి జగన్మోహన్రావు, జాగర్లమూడి మహేష్,ఆంజనేయుల తదితరులు పాల్గొన్నారు.

## సిఐ మాకినేనిని కలిసిన దేవస్థానం ఈవో

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఇటీవల పామూరు సిఐగా భాధ్యతలు చేపట్టిన మాకినేని నారాయణరావును ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరి రాజు నరసింహబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. బుధ




వారం పామూరులోని కార్యాలయంలో సిఐను కలిసిన ఇఓ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 16వ తేది కార్తీకమాసం సందర్భంగా దేవస్థానం ఆవరణలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీమహావిష్ణువు, శ్రీ నారాయణస్వామి వార్లకు కార్తీకమాస మహాపుష్పయాగం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తప్పనిసరిగా రావాలని అదేవిధంగా ఆదివారం ఉదయం మహాపుష్పయాగం పూర్తయ్యేవరకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సిఐను ఇఓ కోరారు.

## 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

దర్శి, మేజర్‌న్యూస్: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహిం చబడునని గ్రంథ పాలకురాలు విజయకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన, విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, పాటల పోటీలు, చిత్రలేఖనం పోటీలు, ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వారోత్సవాల ముగింపు రోజున బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందని, విద్యార్థిని విద్యార్థులు స్థానిక విద్యాసంస్థల ఉపాధ్యాయులు పుస్తక ప్రియులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా గ్రంథ పాలకురాలు వి.విజయ కుమారి కోరారు.

# 18న ధర్నాలను జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్: సామాజిక న్యాయం, ఆత్మ గౌరవం కోసం, దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను ఖండిస్తూ ఈనెల 18వ తేదీన సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జరిగే ధర్నాలను జయ ప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపునిచ్చారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై సనాతనవాది దాడికి పాల్పడటం అందరం చూసామన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఈనెల 18న ఒంగోలులో జిల్లా కార్యాలయం వద్ద, మార్కా పురం, కనిగిరి ఆర్.డి.ఓ కార్యాలయాల ఎదుట జరిగే ధర్నా కార్యక్రమాలలో సిపిఐ సభ్యులు, సానుభూతిపరులు, అభిమానులు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు, బీసీ సంఘాల నేతలు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరారు.

## వసతిగృహాల్లో కనీస వసతులు కల్పించండి



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ బాలికల వసతి గృహాల్లో సరైన సదుపాయాలు మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని వెంటనే సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని విద్యార్థులకు కావలసిన కాస్మోటిక్ చార్జెస్ ప్లేట్స్ దుప్పట్లు, పాఠ్యపుస్తకాలు మౌలిక వసతులు వెంటనే కల్పించాలని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి షేక్ తాహిద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ (అఖిల భారత విద్యార్థి సమాఖ్య) సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం కనిగిరి ఎస్సీ వన్ బాలికల వసతి గృహమును ఏఐఎస్ఎఫ్ స్థానిక నాయకులు సందర్శించారు.నూతనసమితి (కళాశాల) అధ్యక్షురాలుగా ఏ.మెర్లిన్, కార్యదర్శిగా బి.భవాని, ఉపాధ్యక్షురాలుగా ఐ.స్పందన, సహాయ కార్యదర్శిగా జి.వెన్నెల, కోశాధికారిగా కె.శ్రావణి నూతన సమితి (పాఠశాల) అధ్యక్షురాలుగా ఎస్.అనూష, కార్యదర్శిగా వి.చింటు, ఉపాధ్యక్షురాలుగా ఏ.ఎస్తేర్‌రాణి, సహాయ కార్యదర్శిగా జి.సింధు, కోశాధికారిగా బి.కామాక్షి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి పట్టణ కార్యదర్శి గూడూరి సురేష్, పట్టణ బాలికల సమితి నాయకులు అప్పు, దీక్ష, రూతు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ పద్ధతులు ద్వారా అధిక దిగుబడులు

పంగులూరు, మేజర్‌న్యూస్: రైతులు వ్యవసాయం లో అధునాతన పద్ధతులు అవలంబించడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి డి.సుబ్బారెడ్డి అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని అలవలపాడు జాగర్లమూడి వారి పాలెం గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ, పురుగుమందులు ఎరువులు వాడకం తగ్గించి సేంద్రీయ పద్ధతులు ద్వారా పంటలు సాగు చేస్తే భూసారం పెరుగుతుందని సుబ్బారెడ్డి చెప్పారు. మొక్కజొన్న పంటలో విత్తన శుద్ధి చేయడం వలన పంటపై ఆశించే తెగుళ్ళు, పురుగులు నివారించబడ తాయని, మొక్క ఎదిగే సమయంలో ఎటువంటి చీడపీడలు ఆశించకుండా ఉండేందుకు విత్తన శుద్ధి చేయడం కీలకమైన పనని చెప్పారు. రెండు గ్రాముల మ్యాంకోజెబ్, నాలుగు గ్రాముల ఇమిడా క్లోరోఫిడ్ ఒక లీటరు నీటికి కలిపి ఈ ద్రావణంలో విత్తనాలను ఒక గంట సేపు నానబెట్టి తర్వాత నాటుకోవాలని సుబ్బారెడ్డి సూచించారు.

# ద్విచక్రవాహనాలు ఢీకొని ఒకరి మృతి

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని గుంటూరు కర్నూలు రహదారిపై వెల్లల చెరువు గ్రామం వద్ద వల్లభ డైరీ వద్ద 11వ తేదీ సాయంత్రం నాలుగు గంటల సమయంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే వెల్లల చెరువు గ్రామానికి చెందిన పొందూరు ఏడుకొండలు ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన మరొక ద్విచక్ర వాహనదారుడు అతివేగంతో ఏడుకొండలు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఏడుకొండలకు చెవులు ముక్కునుండి రక్తం కారి గాయాలు కాగా బాధితున్ని నరసరావుపేట ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ



మరణించినట్లు ఎస్సై ఎం పట్టాభిరామయ్య తెలిపారు మృతుడు ఏడుకొండలు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పట్టాభిరామయ్య తెలిపారు.

## రైలు ఢీకొని ఏల్చూరు మహిళ మృతి

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మండలం లోని ఏల్చూరి గ్రామానికి చెందిన పోలిశెట్టి మహాలక్ష్మమ్మ అనే మహిళ పల్నాడు జిల్లా నరస రావుపేట లోని మూడవ గేటు వద్ద పెదకూర కాయల మార్కెట్ వద్ద పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మృతి చెందినట్లు తెలిసింది దీనితో ఏల్చూరు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: 13వ తేది గురువారం 33/11కెవి నిపట్లపాడు సబ్‌స్టేషన్ వద్ద లైన్ వర్క్ జరుగును. కావున ఉదయం 7.00 గంటల నుండి 10.00గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ అంతరాయం కలుగును.కావున నిప్పట్లపాడు సబ్ స్టేషన్ పరిధిలో నిపట్లపాడు,దేవరపాలెం, బక్కిరెడ్డిపాలెం, ఒబచెట్లపాలెం గ్రామాలకు విద్యుత్‌కు అంతరాయం కలుగును.కావున వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్‌శాఖ, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు.




## దేశభక్తిని నింపిన వందేమాతరం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భారత స్వాతంత్ర పోరాటానికి స్ఫూర్తి నింపి దేశభక్తిని పెంచిన వందేమాతర గీతం 150వ వార్షికోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను చేత పూని గీతం ఆలపించటం జరిగిందని స్థానిక టి.ఎం. రావు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సందులూరు రామ కోటేశ్వరావు అన్నారు.బుధవారం వందేమాతరం 150 ని బాల బాలికలచే ఏర్పాటు చేయటం జరిగినదని బకిం చంద్ర చటర్జీ ఆనంద మార్గం అనే గ్రంథంలో ఈ గేయం రచించి నవంబర్ నాటికి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఈ ఉత్సవాలు జరిగాయన్నా రు. కరస్పాం డెంట్ పి మల్లికార్జున రావు, ఎస్ఎంసి చైర్మన్ ఏ సుగుణ కుమారి, ఉమామహేశ్వరరావు, మహమ్మద్ అనూల్ హుక్ఉ,పాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## గొట్టిపాటి లక్ష్మిని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన ఎంఈఓ

దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యా బుద్ధులు నేర్పించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు దేనినని పాఠశాలలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు చేస్తూ విద్యార్థుల ను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఎంఈఓలదేనని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. దర్శిలోని డాక్టర్ లక్ష్మీ నివాసంలో దర్శి మండల నూతన విద్యాశాఖ అధికారిగా కేదారి మాలకొండయ్య బుధవారం బాధ్యలు చేపట్టిన సందర్భంగా దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీని, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ దర్శి మండల నూతన ఎంఈఓ మాలకొండయ్యని అభినదించారు. ఈ కార్యక్రమంలో దర్శి మండలంలోని ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సింగరకొండ దేవస్థానాన్ని సందర్శించిన టిటిడి దేవస్థానం ఆగమ సలహాదారులు

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు రాజగోపురాల నిర్మాణము మరియు ప్రాకారము పునః నిర్మాణం నిమిత్తం స్మార్త ఆగమా సలహాదారుడు మరియు టీటీడీ దేవస్థానం ఆగమ సలహాదారుడు అయినటువంటి విజయభాస్కర శాస్త్రి దేవస్థానం ను సందర్శించారు. వీటి నిర్మాణంలో సలహాలు ఇవ్వడం జరిగింది. అదే విధముగా దేవస్థానం గోశాల ,కోనేరు నిర్మాణం మరియు మరుగు దొడ్లు నిర్మాణము చేయుటకు అవసరమైన స్థలాన్ని పరిశీలన చేశారు. ఈ కార్యక్ర మంలో దేవస్థాన సహాయ కమిషనర్ మదమంచి తిమ్మా నాయుడు, పాలకమండలి చైర్మన్ చుండూరు మురళి సుధాకర్ రావు మరియు సభ్యులు నూతి ప్రసాద్, చంద్రశేఖర్, వెంకటరత్నమ్మ, పద్మజ ,నాగమ్మ, గోపి ,ఆంజనేయులు, సుబ్బారావు, సురేష్ బాబు, దేవస్థానం వేద పండితులు వంగల హరిశంకరరావుధాని, ఆచార్య లు, శ్రీరామ్ మూర్తి, తదితరులు ఉన్నారు.

# పేదల సొంత ఇంటి కలను నెరవేర్చడమే కూటమి లక్ష్యం







గిద్దలూరు, మేజర్‌న్యూస్: పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజానగర్ – ఎన్టీఆర్ కాలనీలో కాకర్ల లక్ష్మీదేవి నూతనంగా నిర్మించుకున్న ఎన్టీఆర్ గృహ ప్రవేశ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల మంది లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలు అందజేయడం సంతోషకరమన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో 7190 మంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ గృహాలు మంజూరు అయ్యాయని, గిద్దలూరు పట్టణంలో 114 మందికి మంజూరు అయ్యాయన్నారు. గృహాలు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందచేశారు. ప్రతీ ఒక్కరూ ఇంటి నిర్మాణం చేపట్టాలని కోరారు. రానున్న మూడున్నర ఏళ్లలో రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి కూటమి ప్రభుత్వం ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పేదల సొంత ఇంటి కల నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు ముందుకు వెళ్తున్నారని తెలిపారు. వైసిపి పాలనలో పేదల ఇంటి కలను నిర్వీర్యం చేశారని, 4.73 లక్షల ఇల్లు రద్దుచేసి పేదలకు అన్యాయం చేశారని విమర్శించారు. 2.73 లక్షల మంది పేద లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకుంటే నాటి వైసిపి ప్రభుత్వం బిల్లులు చెల్లించక ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల నోట్లో మట్టి కొట్టారని దుయ్యబట్టారు. పేదలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ మరోవైపు అభివృద్ధిలో ముందుకు వెళ్తుందని, నివేశిత స్థలం లేని లబ్ధిదారులకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ప్రభుత్వం ఇస్తుందని అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, హౌసింగ్ డీఈ ఖదీర్ బాషా, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, టీడీపీ నాయకులు దప్పిలి కాశిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ మరియు పట్టణ కౌన్సిలర్లు లోక్కు రమేష్, బిల్లా రమేష్, పట్టణ నాయకులు, అధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు టిడిపికే సొంతం: ఎమ్మెల్యే ఆనందబాబు





వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: దేశంలో ఎక్కడా లేనివిధంగా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు ఉన్న పార్టీ తెలుగుదేశం మాత్రమేనని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు, బుధవారం సాయంత్రం స్థానిక ఎన్టీఆర్ పుర వేదిక వద్ద తెలుగుదేశం పార్టీలో నూతనంగా పదవులు పొందిన మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,అనుబంధ సంఘాల పార్టీలో పదవులు పొందిన నాయకులు మరియు క్వశ్చన్ ఇంచార్జిలు బూత్ ఇన్చార్జిలకు పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటి నుంచి అన్న ఎన్టీఆర్ నాయకత్వంలో పార్టీని క్రమశిక్షణతో నడిపించారన్నారు.అదే రీతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పార్టీని ముందుకు నడిపించడంలో ఆయన చూపిన చొరవ ఆదర్శనీయమన్నారు, పార్టీలో పదవి పొందినటువంటి నాయకులు క్రమశిక్షణ గల పార్టీగా పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడాలన్నారు.తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్తకు మరియు కార్యకర్తల సంక్షేమానికి యువనేత లోకేష్ ప్రత్యేక సద చూపుతున్నారని ఆనందబాబు గుర్తు చేశారు, అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ఏనాడు పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణ గీటు రాయి దాటలేదని గుర్తు చేశారు, పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పార్టీ ప్రతిష్ట పెంచే విధంగా పనిచేయాలని అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సమయత్వం కావాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి,పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయబాబు,మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,గాజుల వెంకటసుబ్బయ్య,శివారెడ్డి,వాకా ఆనంద శేషుబాబు,డొక్కు శ్రీనివాసరావు,యడ్ల జయశీల రావు, కొత్తపల్లి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# బల్క్ డ్రగ్ పార్కుకు సీఎం సానుకూలత



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కనిగిరిలో ప్రారంభమైన ఎమ్ఎస్ఎంఈ పార్క్‌లో బల్క్ డ్రగ్ పార్క్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక భూమి కేటాయించాలని బల్క్ డ్రగ్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇటీవల కోరిన విషయం తెలిసిందే. ఈ మేరకు నేషనల్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించి, బల్క్ డ్రగ్ పార్క్ ప్రతిపాదనను సీరియస్‌గా పరిగణనలోకి తీసుకున్నారు. సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడమే కాకుండా, ఈ అంశంపై మరింత విస్తృతంగా చర్చించేందుకు బీడీఎం ఏఐ ఎగ్జిక్యూటివ్ బాడీని కలవమని సూచించారు. సీఎం స్పందనపై డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, కనిగిరి ఎమ్ఎస్ఎంఈ పార్క్ పరిధిలో 500 నుండి 1000 ఎకరాల భూమిని బల్క్ డ్రగ్ యూనిట్లకు కేటాయించి, రహదారులు, విద్యుత్, నీటి వనరులు వంటి అవస రమైన మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి లకు అలాగే అధికారులకు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పీఎం ఆవాస్ యోజన గృహాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



బాపట్ల మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గోపాపురం గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ అర్బన్ పథకం ద్వారా నిర్మించుకున్న గృహాలను బుధవారం స్థానిక ఎమ్మెల్యే వేకెన్సీ నరేంద్ర వర్మ ప్రారంభించి గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ శ్రీనివాసరావు బాపట్ల తాసిల్దార్ సలీమా హౌసింగ్ అధికారి, మండల పార్టీ అధ్యక్షుడు ముక్క మాల సాంబశివరావు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆశీర్వాదం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీ రామయ్య కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కొత్త కమిటీలతో పార్టీ బలోపేతం దిశగా అడుగులు

వేటపాలెం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన నాయకులు, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. పట్టణ, మండల, క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయిలకు చెందిన సుమారు 1,400 మంది సభ్యులు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య నేతృత్వంలో




ప్రమాణం చేశారు. పార్టీ ఆశయాలు, లక్ష్యాలకు కట్టుబడి ప్రజాసేవా దృక్పథంతో పనిచేస్తామని అందరూ సంకల్పించారు.కొత్త అధ్యక్షుల నియామకం ఈ సందర్భంలో వివిధ స్థాయిల్లో కమిటీ అధ్యక్షులుగా ఈ నియామకాలు జరిగాయి.పట్టణ అధ్యక్షుడు: దోగిపర్తి వెంకట సురేష్ వేటపాలెం మండల అధ్యక్షుడు: గుత్తి సీతారామాంజనేయులు చీరాల మండల అధ్యక్షుడు: గంజి పురుషోత్తం నియోజకవర్గ స్థాయిలో ఇంకా అనుబంధ కమిటీలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జీలు, వేటపాలెం–చీరాల పట్టణ గ్రామ/వార్డ్ అధ్యక్షులను కూడా నియమించారు.ప్రజాసేవే పార్టీ బలానికి మూలం" అని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేయాలి



### ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యునిగా నియమితులైన కఫిల్ బాషా తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులతో కలిసి శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ నిష్పక్షపాతంగా అందర్నీ కలుపుకొని పోతూ మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. కఫిల్ భాష మాట్లాడుతూ ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ తనపై పెట్టుకుని నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందర్నీ కలుపుకొని ముస్లిం సంక్షేమం కోసం మైనార్టీ హక్కుల కోసం తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పఠాన్ హనీఫ్ ఖాన్, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ అజీమున్నీసా, ఒంగోలు నగర మైనారిటీ సెల్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ శిలార్ పఠాన్ నాయబ్, నియోజకవర్గ కార్యదర్శి షేక్ మున్నా, జమీల్ భాష, సయ్యద్ అల్లా బక్షు, షేక్ గౌస్‌బాషా, సయ్యద్ కరి ముల్లా, 3,4డివిజన్ల టిడిపి అధ్యక్షులు షేక్ అల్లా బక్షు, మహమ్మద్ ఖాన్, ఒంగోలు ఖబరస్థాన్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మస్తాన్‌వలి, షేక్ జిలానీ, టిడిపి మైనారిటీ నాయకులు షేక్ కాలేషా బాబు, షేక్ అల్తాఫ్, పఠాన్ నజీర్ ఖాన్, సిద్దిక్, యూసుఫ్, షేక్ కాలేషా, పలువురు మత పెద్దలు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మంగమూరు గ్రామంలో బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా పేద వర్గాలకు సంబంధించి 3,00,192 గృహాలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా కందుల ఆదిలక్ష్మి గృహానికి సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్. విజయ్ కుమార్ ప్రారంభించారు. మంగమూరు ఎస్సీ కాలనీలో కందుల ఆదిలక్ష్మి రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, ప్రధానమంత్రి ఆవాస్ యోజన -2.0 పథకం కింద ఈ గృహాన్ని నిర్మించారు. అయితే ఆదిలక్ష్మి నూతన గృహప్రవేశ వేడుకలకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి గృహ నిర్మాణాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం పేద వర్గాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈ



సందర్భంగా కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పేద వర్గాలకు ఈ గృహాల నిర్మాణానికి స్వచ్ఛందంగా ఒక లక్ష 80 వేల రూపాయలను మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిప్యూటీ ఇంజనీర్ పి.చెన్న రాయుడు, అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్.మణి ప్రసాద్, ఎంపీడీవో డి.సురేష్ బాబు, తాహసిల్దార్ ఎస్.ఎల్.నారాయణ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, ఎంపీపీ బుడంగుంట విజయ నాగేశ్వరరావు, మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు నల్లూరి నారాయణరావు, ఒంగోలు ఎన్ఎస్పి. డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు, ఎన్ఎస్పి నీటి సంఘం అధ్యక్షులు అబ్బూరి శీను, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మధుసూదన్ రావు, పంచాయతీరాజ్ ఏఈ. వీరాంజనేయులు, వెలుగు ఏపీఎం టి.బాబురావు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కె.గోపీకృష్ణ, హౌసింగ్ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్లు నాగరాజు, నాగలక్ష్మి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యం

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్ లో బుధవారం కనిగిరి నియోజకవర్గానికి చెందిన 25 మంది లబ్దిదారులకు సీఎం సహాయ నిధి క్రింద మంజూరైన రూ.16,05,862లు చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలు వైద్య ఖర్చుల నిమిత్తం అప్పులు పాలు కాకుండా ఉండాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సకాలంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చిత్త శుద్ధితో పనిచేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి, హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, నాయకులు బాలు ఓబులరెడ్డి, షేక్ షరీఫ్, షేక్ రహీమ్ తదితరులు ఉన్నారు.

## నేడు టిడిపి నూతన కమిటీల ప్రమాణ స్వీకారం



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం లోని టిడిపి నూతన కమిటీగా ప్రమాణ స్వీకారం గురువారం జరుగుతుందని మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు తెలిపారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, యువనాయకులు, జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలోని కురిచేడురోడ్డు లోగల పి.టి.యస్ కన్వెన్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన దర్శి నియోజకవర్గ మండల, క్లస్టర్, యూనిట్, బూత్ టౌన్, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ జరుగుతుందని ఈ కార్యక్రమాలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొంటారని ఆయన తెలిపారు.

# ఘనంగా మాగుంట రాఘవరెడ్డి జన్మదిన వేడుకలు

### ఒంగోలు మాగుంట కార్యాలయంలో అభిమానులు బర్తడే సంబరాలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: యువ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త మాగుంట రాఘవరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బర్తడే కేకను అభిమానులు కట్ చేసి యువ నేతకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెజవాడ సురేష్ రెడ్డి, స్థానిక నాయకులు తాత ప్రసాద్, బెల్లం సత్యం, కుప్పం రంగ సాయి, నాదెళ్ల సుధాకర్, సేన రెడ్డి, కండె శ్రీనివాసులు, సరస్వతి విద్యాసంస్థల చైర్మన్ రమణారెడ్డి, ఆళ్ళ శ్రీనివాసులురెడ్డి, కొర్రపాటి శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా మాగుంట కార్యాలయంలో స్థానిక నాయకులు గుమ్మడి రఘు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ కార్యక్రమంలో బెజవాడ సురేష్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా తెలుగుదేశంపార్టీ

పంగులూరు, మేజర్‌న్యూస్: పార్టీ సభ్యత్వం ఉన్న ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని మండల టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్ అన్నారు. మండల పరిధిలోని రామకూరు గ్రామ నివాసి తెలుగుదేశం పార్టీ కార్యకర్త రోడ్డు ప్రమాదంలో మరణించగా అతనికి



తెలుగుదేశం పార్టీ తరుపున సభ్యత్వం కార్డు ఉన్నందువల్ల టీడీపీ పార్టీ తరుపున 5 లక్షలు ప్రమాద బీమా చెక్కును జె.పంగులూరు మండల టీడీపీ అధ్యక్షులు రావూరి రమేష్ బాబు రామకూరు గ్రామ ఉపసర్పంచ్ పెదవల్లి అశోక్ బాబు కుటుంబ సభ్యులకు అందజేశారు.

# జనగణన - 2027 ప్రీ-టెస్ట్‌ను పక్కాగా నిర్వహించాలి

### రాష్ట్ర జనాభా గణన డైరెక్టర్ జె. నివాస్ ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనగణన-2027 ముందస్తు ప్రణాళికలో భాగంగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంపిక చేసిన పొదిలి నగర పంచాయతీ పరిధిలోని 7వ వార్డులు (13, 14, 15, 16, 17, 18, 20)లో నవంబర్ 10 నుండి 30 వరకు ప్రీ-టెస్ట్ మొదటి దశను పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర జనాభా గణన డైరెక్టర్ జె. నివాస్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లతో మాట్లాడుతూ సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన ఇళ్ల స్థితి, కుటుంబ యజమాని వివరాలు, అలాగే త్రాగునీరు, మురుగునీటి పారుదల, మరుగుదొడ్లు, వంటగది లభ్యత, రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కార్ వంటి సౌకర్యాలపై మొత్తం 34 ప్రశ్నలకు సంబంధించిన వివరాలు సేకరించబడతాయని తెలిపారు. సేకరించిన వివరాలను మొబైల్ యాప్‌లో ఖచ్చితంగా నమోదు చేయాలని ఆయన సూచించారు. వార్డు నం. 18 మరియు 20ల్లో ఎన్యూమరేటర్లు యాప్ ద్వారా భవనాల జియో-ట్యాగింగ్ విధానాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి, అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి, జనాభా గణన అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. శ్రీనివాసరావు, పొదిలి కమిషనర్, ఛార్జ్ ఆఫీసర్ కె.ఎల్.ఎన్. రెడ్డి, తహసీల్దార్ కృష్ణారెడ్డి, జనాభా గణన అధికారులు, అలాగే రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావ్ పూలే నాటక ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ఆధ్వర్యంలో సింధూర కల్చరల్ అసోసియేషన్ ఒంగోలు వారి మహాత్మ జ్యోతిరావ్ పూలే - నాటకం కార్యక్రమాన్ని నవంబర్ 16న ఆదివారం సాయంత్రం ఒంగోలు హైదరి క్లబ్ నందు నిర్వహిస్తున్నట్లు సింధూర కల్చర్ అసోసియేషన్ సభ్యులు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీని కలసి పోస్టర్‌ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సింధూరకల్చరల్ అసోసియేషన్ సభ్యులు రచన డాక్టర్ డి.విజయభాస్కర్, దర్శక పర్యవేక్షణ డాక్టర్ పాటిబండ్ల ఆనందరావు



దర్శకత్వం బాలినేని నాగేశ్వరరావు, ఆర్గనైజర్స్:- ఉన్నం వెంకట శేషయ్య, మద్దినేని హరినాధ బాబు, కోఆర్డినేటర్స్ బంకా చిరంజీవి, కేవిల్ నరసింహారావు పాల్గొన్నారు.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## జిల్లా గ్రంథాలయ సంస్థ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కార్యదర్శి జీవి శివారెడ్డి, జిల్లా కేంద్ర గ్రంథాలయం ఇన్చార్జి డిప్యూటీ లైబ్రేరియన్, కె. సంపూర్ణ కాళహస్తి, కమిటీ సభ్యులు డాక్టర్ మధురశ్రీ కవి బందికట్ల నాగేశ్వరరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయ సిబ్బంది టి. కృష్ణవేణి పాల్గొన్నారు.


## హలో మాదిగ-ఛలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ



చీమకుర్తి, మేజరన్యూస్: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయి మీద జరిగిన పాశవిక దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ  ఆదేశాలు మేరకు బుధవారం చీమకుర్తిలో లిచలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఢిల్లీ కేంద్రంగా జంతర్ మంతర్ లో నవంబర్ 17న జరగబోవు దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన కార్యక్రమానికి ప్రతి మండలం నుండి అధిక సంఖ్యలో ఢిల్లీకి తరలి రావాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు బిక్షాలు మాదిగ, ఎంఎస్పి ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు నేలపాటి రాజు మాదిగ, ఒంగోలు నగర అధ్యక్షులు గుంటూరి ప్రభుదాస్ మాదిగ, కొండేపి నియోజకవర్గం ఇంచార్జ్ పూనూరి క్రిస్టఫర్ మాదిగ, కనిగిరి నియోజకవర్గం, ప్రకాశం జిల్లా కో కన్వీనర్ గౌడిపేరు కాంతారావు మాదిగ, పొదిలి సురేష్ మాదిగ, చీమకుర్తి ప్రధాన కార్యదర్శి బుట్టి సాల్మన్ మాదిగ, బిరుదుల లింగయ్య మాదిగ,జె. రాజు మాదిగ, టి. ప్రభుదాస్ మాదిగ, అనపర్తి ఆదాము మాదిగ, తేల హృదయ్ మాదిగ మరియు ఎంఆర్పిఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం

**మొదటి పేజీ తరువాయి** నెరవేర్చుతోందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు  దూరదృష్టి వల్ల కేవలం 17 నెలల్లోనే 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి పేదలకు తాళాలు అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా పిఎంఏవైయు 2,13,180 ఇళ్ళు, పిఎంఏవైజి ద్వారా 66,397 ఇళ్ళు, పిఎం 5980 ఇళ్ళు మొత్తం 2,85,557 ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడం ప్రారంభించారన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఒక్క ఇల్లు కూడా నిలిపివేయకుండా కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి పని చేసిందని ఎమ్మెల్యే మాలకొండయ్య పేర్కొన్నారు. అనంతరం గృహాలను ప్రారంభించి ఇంటి తాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రషీద్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ ఛైర్పర్సన్ సుబ్బయ్య, అనపర్తి రత్నబాబు, కౌన్సిలర్లు సత్యానంద, పిక్కి నారాయణ, మస్తాన్‌రావు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# ఆటిజం కేంద్రం ఏర్పాటుకు స్థల సేకరణ జరగాలి:కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల : బాపట్ల మున్సిపల్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఆటిజం కేంద్రం ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులకు సూచించారు.బుధవారం, బాపట్ల మున్సిపల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని నూతన భవనంలో తాత్కాలికంగా ఆటిజం కేంద్రం నిర్వహణ కొరకు కేటాయించిన గదులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో మానసిక వికలాంగుల కొరకు శాశ్వత ఆటిజం కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన తెలిపారు. ఆటిజం కేంద్రంను మున్సిపల్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో భవన నిర్మాణం కొరకు స్థల సేకరణ చేయాలని, ఆ స్థల సేకరణ విషయంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్త వహించాలని ఆయన అన్నారు. ఆటిజం భవన నిర్మాణం కొరకు ప్రభుత్వం సుమారు 28 లక్షల రూపాయలు కేటాయించినట్లు ఆయన తెలిపారు. బాపట్ల మండలంలోని ఈస్ట్ పిన్నిబోయిన వారి పాలెంలో జిల్లా క్రీడల సముదాయ నిర్మాణం కొరకు జిల్లా క్రీడల సంస్థకు అందజేసిన సర్వేనెంబర్ 1515 లోని 7 ఎకరాల 55 సెంట్ల భూమిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా 7 ఎకరాల 55 సెంట్లు  భూమికి సంబంధించిన వివరాల పై జిల్లా కలెక్టర్ బాపట్ల మండల



రెవెన్యూ అధికారిని ఆరా తీశారు. క్రీడల సముదాయంలో ఏర్పాటు చేయబోయే క్రీడల వివరాల పై సంబంధిత  అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. క్రీడల సముదాయ నిర్మాణం కొరకు డిపిఆర్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ బాపట్ల మండల రెవెన్యూ అధికారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండల రెవెన్యూ అధికారి సలీమా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఐ ఈ డి కోఆర్డినేటర్ జ్యోష్న మరియు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే సొంతింటి కల సాకారం

**లబ్ధిదారులకు గృహాల మంజూరు పత్రాలను అందజేసిన ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి**

దర్శి, మేజర్‌న్యూస్: రాజకీయాలకతీతంగా కక్ష సాధింపులకు తావు లేకుండా పేదల సొంతింటి కల నెరవేర్చడమే తన బాధ్యతని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామం లో 54 మంది ఇంటి యజమానులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ – ప్రధానమంత్రి ఆవాస్ యోజన – 2.0 పథకం క్రింద పక్కా గృహముల మంజూరు ఉత్తర్వుల పత్రముల పంపిణీ, భూమిపూజ కార్యక్రమంలో దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను కూల్చివేసిందన్నారు. తమకు పేదల సంక్షేమమే ముఖ్యమని జగన్ మాదిరిగా పథకాలను మధ్యలో వదిలేసే ప్రసక్తే లేదన్నారు. పేద వర్గాల ఆకాంక్షల కనుగుణంగా ఇంటి స్థలం గృహ నిర్మాణం మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళ వలె 20 నెలల కూటమి పాలన జనరంజకంగా ముందుకు వెళుతుంది. గత ఐదేళ్ల వైసిపి విధ్వంస పాలనలో





ప్రజలను పట్టించుకున్న వారు లేరు, అభివృద్ధి లేదు, సంక్షేమం పేరుతో వైసిపి నాయకులు దోచుకోని దాచుకున్నారు. వారి అక్రమాలు అవినీతి కుంభకోణాలు ఒక్కొక్కటి మనం చూస్తున్నామని, అయితే ఐదేళ్లు ప్యాలెస్ వీడని నేతలు ఇప్పుడు ఉనికి కోసం ఉద్యమాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రజల అవసరాలు తీర్చేనాయకుడు చంద్రబాబు అని అన్నారు. దర్శి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా మార్చుకుందామని, అభివృద్ధి ఎజెండాగా ముందుకు వెళదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కల్పన, హౌసింగ్ ఏఈ షాకీర్ బాషా, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ తాండవ కొండలు, పంచాయతీ సెక్రటరీ ఝున్సీరాణి, వి.ఆర్.ఓ దుర్గాప్రసాద్, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు తిండి నారాయణ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు రాచపూడి పేతురు, నీటిసంగం అధ్యక్షులు వెంకట రామిరెడ్డి, గొర్రె సుబ్బారెడ్డి, గోవిందరెడ్డి, దర్శి పట్టణ పార్టీ అధ్యక్షులు చిన్నా, కొత్తపల్లి గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.





# అర్హులందరికీ సొంతిల్లు

**మొదటి పేజీ తరువాయి** ఆర్థిక ప్రయోజనం కలిగిందన్నారు. అదేవిధంగా వివిధ నిర్మాణ దశలు పూర్తి చేసుకున్న 11,443మంది లబ్ధిదారులకు రూ.18.36 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించినట్లు చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు సొంత ఇల్లు ఉండాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒంగోలు నియోజకవర్గంలో 400 ఇళ్ల నిర్మాణం పూర్తయింది అన్నారు. నగరంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రతి మూడు నెలలకు ఒకసారి తాను జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, మేయర్ గంగాడ సుజాతలు మాట్లాడారు. తొలుత ఇల్లు మంజూరైన పి.రమాదేవి – శ్రీనివాసరావు దంపతుల గృహ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటి నిర్మాణం పూర్తయిన బి.సుభాషిణి – కోటేశ్వరరావు దంపతులకు ఇంటి తాళపు చెవి అందించి, ప్రభుత్వం తరఫున నూతనవస్త్రాలను అందజేశారు. కొత్తగా ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులకు కూడా సంబంధిత పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, హౌసింగ్ పీడీ, ఒంగోలు ఆర్డీఓ, ఒంగోలు కమిషనర్, అధికారులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**మొదటి పేజీ తరువాయి** మండలం అనుమోలు సాంబశివరావు, కొండేపి మండలం కొర్రపాటి వసంతరాయుడు, మర్రిపూడి మండలం గోపిరెడ్డి శ్రీనివాసులను, అన్ని విభాగాల కమిటీల సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించి అభినందించారు. ఈసందర్భంగా సత్య మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన వారికి పదవుల్లో సముచిత స్థానం కల్పించామని, అన్ని సామాజిక వర్గాల వారికి న్యాయం చేశామని, ప్రతి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చిన దామచర్ల కుటుంబం అండగా ఉంటానని ఈసందర్భంగా



తెలియజేశారు. అంతకు ముందు గా స్వర్గీయ నందమూరి తారక రామారావు దామచర్ల ఆంజనే యులు చిత్రపటాలకు పూలమా లలు వేసి నివాళులర్పించారు ఈకార్యక్రమంలో గొర్రెపాటి రామయ్య చౌదరి, బత్తుల నారాయణస్వామి, యువ నాయకులు నేతి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో నిరుపేదలకు పక్కా గృహ నిర్మాణమే లక్ష్యం

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: నిరుపేదలు పక్కా గృహాలు నిర్మించుకునేందుకు చంద్రబాబు సారధ్యం లోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనందబాబు తెలిపారు.బుధవారం గృహప్రవేశాల కార్యక్రమంలో భాగంగా వేమూరు మండలం చదలవాడ గ్రామంలో ప్రభుత్వం ద్వారా నిర్మించుకున్న పక్కా గృహాలను గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఆనందబాబు మాట్లాడుతూ పేద వర్గాలకు కూడు,గూడు,గుడ్డ నినాదంతో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వారి అభ్యున్నతికి చర్యలు తీసుకుంటున్నదన్నారు.గత ప్రభుత్వ హయాంలో పేదలకు పక్కా గృహాలు నిర్మాణం పేరుతో కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని గుర్తు చేశారు.అర్హులైన పేదలందరికీ పక్కా గృహాలు నిర్మించుకునేందుకు





ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ నిర్మించుకున్న వారికి గృహ నిర్మాణ లబ్ధితో పాటు,మరుగుదొడ్డి,ఇంకుడు గుంట వంటివి ఏర్పాటు చేసుకునేందుకు జాతీయ ఉపాధి పథకం ద్వారా లబ్ధి చేకూరుస్తున్నట్టు తెలియజేశారు. లబ్ధిదారులు ఇటువంటి సదవకాశాలను సద్వినియోగపరుచుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా పక్కా గృహాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్డీవో రామలక్ష్మి,గృహ నిర్మాణ సంస్థ పిడి వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్,మండల పార్టీ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య,పిఏసిఎస్ అధ్యక్షులు బొల్లిముంత నాగ కుమార్, తాసిల్దార్ సుశీల,ఎంపీడీవో రవికుమార్,హౌసింగ్ డిఇ లు,ఏఈ లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కొబ్బరి సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం

అద్దంకి, మేజర్‌న్యూస్: కొబ్బరి సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నట్లు మండల ఉద్యాన అధికారిణి ఎస్.దీప్తి తెలిపారు. మైలవరం మరియు ఉప్పలపాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ కొబ్బరి తోటల సాగుకు ఒక హెక్టారుకు ప్రభుత్వం 56 వేల రూపాయలు రాయితీ అందిస్తుందని, వెదురు సాగుకు ఒక హెక్టారుకు 60 వేల రూపాయలు రాయితీ అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు పవన్ సాయి పాల్గొన్నారు.



## స్మశాన సమస్యను పరిష్కరించిన తహసీల్దార్

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పుచౌట పాలెం టగ్రామ దళితుల స్మశాన సమస్యను తహసీల్దార్ శ్రావణ్ కుమార్ పరిష్కరించారు. పౌర హక్కుల దినోత్సవ సభలో స్మశానం లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన తహసీల్దార్ వెంటనే సమస్య పరిష్కరించారు. తక్షణమే సమస్యను పరిష్కరించిన శ్రావణ్ కుమార్, డీటి తలారి దేవప్రసాద్, అధికారులకు దళిత సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

## కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం



జరుగుమల్లి, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం నిర్మాణం జాబితాలో మూడు లక్షల గృహంలో భాగంగా మండల పరిధిలోని సద్దుపాడు గ్రామంలో బుధవారం షేక్ మస్తానమ్మ నూతనంగా నిర్మించిన గృహంకు గృహప్రవేశ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం కు మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు ఈ గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబం పేదల కోసమే పనిచేస్తుందని అర్హులైన లబ్ధిదారులందరికీ త్వరలో ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేస్తామని పెద్ద పేదవాడు సొంత ఇల్లు నిర్మాణం కలను నిజం చేయడమే నీ ప్రభుత్వ లక్ష్యమని ఆయన సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండేపి హౌసింగ్ డిఈ సత్యనారాయణ, మండల హౌసింగ్ ఏఈ ఎస్ఆర్ సింగ్, వర్క్ ఇన్స్పెక్టర్ మురళి పాల్గొన్నారు.

## హుస్సేన్‌రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్‌సిపి యాత్ర



పామూరు, మేజర్‌న్యూస్: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బుధవారం కనిగిరిలో జరిగిన ప్రజా ఉద్యమ ర్యాలీకి మండలం నుంచి భారీగా తరలి వెళ్లారు. మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కనిగిరి వైపు ఉప్పెనలా బయలుదేరారు. ఉదయం నుంచే పామూరు ప్రధాన వీధులు జెండాలతో మార్మోగాయి. ప్రజా వైద్యం రక్షించాలి, ప్రైవేటీకరణ రద్దు చేయాలి, జగనన్న దారి ప్రజల దారి అంటూ నినాదాలు మార్మోగించారు. వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ నేతృత్వంలో వైయస్ఆర్సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు వాహనాలలో ర్యాలీగా కనిగిరికి భయలుదేరారు. ఈ సందర్భంగా గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని వ్యాపారం చేయాలనే ప్రైవేటీకరణ కుట్రను ప్రజలు తిప్పికొడుతున్నారన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వమే ప్రజా వైద్యం కోసం పోరాడుతుందన్నారు. చప్పిడి సుబ్బయ్య, గట్ల విజయ భాస్కర్ రెడ్డి, ఎలిక అచ్చయ్య, గంగిరెడ్డి వెంకటరెడ్డి, కోడూరి రామసుబ్బారెడ్డి, శ్రీరామ్ శ్రీనివాసులు, నాగి రసూల్ మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేరుతున్న రోజు






రేపల్లె, మేజర్‌న్యూస్: పేదల సొంతింటి కల సాకారమవుతున్న చరిత్రాత్మక రోజు అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు మేరకు3 లక్షల ఇళ్ళ గృహ ప్రవేశ పట్టా పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ అందరికీ సొంతిళ్లన్న ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని తెలిపారు.సీఎం దూరదృష్టి వల్ల 16 నెల్లోనే 3 లక్షల ఇళ్లు పూర్తిచేసి అందిస్తున్నాం అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇళ్ల నిర్మాణంలో జాప్యం లేకుండా పూర్తిచేశాం సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని వారికి కూడా ప్రభుత్వ సాయం చేస్తుందని తెలిపారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని సొంతింటి కలను నెరవేర్చుకోవాలని సూచించారు. 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడం కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ, తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, జనసేన పార్టీ సమన్వయకర్త మత్తి భాస్కరరావు, తెలుగుదేశం పార్టీ చెరుకుపల్లి మండల అధ్యక్షులు తాత ఏడుకొండలు గోగినేని రామారావు పార్టీ పట్టణ అధ్యక్షులు మేక రామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల టిడిపి అధ్యక్షునిగా వసంతరాయుడు ప్రమాణ స్వీకారం



కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి మండల టిడిపి అధ్యక్షునిగా అనకర్లపూడి గ్రామానికి చెందిన కొర్రపాటి వీరభోగ వసంతరాయుడు బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం మండల టిడిపి నాయకులు వసంతరాయుడుని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సారెడ్డి నేతి రవికుమార్, బాలకృష్ణ, యస్‌కె సల్మా, ఆముదాలపల్లి గంగాధర్, బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.



## బిక్షదాతలకు స్వాముల అభినందనలు

సీఎస్‌పురం, మేజర్‌న్యూస్: సిఎస్‌పురంలోని పామూరు వెళ్లే రహదారినందు గల అయ్యప్పస్వామి పీఠంలో అయ్యప్ప, శివ, ఆంజనేయ, భవానీ మాలధారణ స్వాములకు బుధవారం సిఎస్‌పురం పట్టణానికి చెందిన మారాసుల వెంకటరావు శ్రీమతి అంజలి దంపతులు కుటుంబసభ్యులు సంగిశెట్టి శ్రీనివాసులు, భవానీ దంపతులు బిక్షవసతి కల్పించారు. ఈ సందర్భంగా మాలధారణ స్వాములు బిక్షదాతలను పీఠం శేషవస్త్రంతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపి అయ్యప్పస్వామి సకల దేవతామూర్తుల అనుగ్రహం ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నట్లు మాలధారణ స్వాములు బిక్షదాతలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భిక్షదాతల కుటుంబసభ్యులు, మాలధారణ స్వాములు, స్థానికులు పాల్గొన్నారు.



## అద్దంకిలో పర్యటించిన ఫుడ్ కమిటీ మెంబర్ జి.దేవి

అద్దంకి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిటీ మెంబర్ జీ.దేవి బుధవారం అద్దంకిలో పర్యటించారు. మండలంలోని చక్రాయపాలెంలో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేశారు. సరుకుల విషయమై కార్డుదారులతో మాట్లాడారు. అనంతరం గురుకుల పాఠశాల, బీసీ సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం అక్కడ కల్పిస్తున్న వస తుల పై ఆరా తీశారు. హాస్టల్లో వంట చేసే విధానాన్ని అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజనాన్ని రుచి చూశారు. ఆమెతోపాటు బాపట్ల జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ భాష, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రకాష్ రావు, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ యువ స్వరూప, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ప్రభావతి, ఎంఈఓ కెవి శ్రీనివాసరావు ఉన్నారు.



## ప్రధానమంత్రి ఆవాస యోజన గృహప్రవేశాలు

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మున్సిపల్ పరిధిలోని రాజీవ్ కాలనీలో ప్రధానమంత్రి ఆవాస యోజన గృహప్రవేశాల కార్యక్రమం బుధవారం జరిగింది. మున్సిపల్ కమిషనర్ రవీంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హౌసింగ్ డిఈ శివకుమార్ మాట్లాడారు. గతంలో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం 1.8 లక్షలు మంజూరు చేసిందని ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో 2.5 లక్షలు మంజూరు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యంగా తెలిపారు. అనంతరం అద్దంకి పట్టణ పరిధిలో 185 మందికి హౌసింగ్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వరూధిని, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్, ఐదో వార్డ్ కౌన్సిలర్ దేసు పద్మేష్, 4,6,12 వార్డు కౌన్సిలర్లు మాగులూరి తిరుపతమ్మ, కంపా రజిని, అత్తులూరి రమేష్, కాకాని అశోక్, గార్లపాటి శ్రీనివాసరావు, వడ్డవల్లి పూర్ణచంద్రరావు, రావులపల్లి వెంకట్రావు, అనిల్, రంజిత్ తదితరులున్నారు.

## రేపటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూన్యూస్: ఈనెల 14వ తేదీ నుండి వేమూరు శాఖా గ్రంథాలయంలో 58 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుపనున్నట్లు శాఖా గ్రంథాలయ అధికారి కంచర్ల శ్రీనివాసరావు బుధవారం తెలియజేశారు. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వారం రోజులు పాటు వ్యాసరచన,వకృత,పోటీలు, గ్రంథాలయ పితామహులను స్మరించుకోవడం,ఆటల పోటీలు వంటి పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా భట్టిప్రోలు మాటూరు రామారావు శాఖ గ్రంథాలయంలో కూడా నవంబర్ 14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ శాఖ అధికారి కలపాల సుభాష్ చంద్రబోస్ బుధవారం తెలిపారు.







## ఘనంగా మాగుంట రాఘవరెడ్డి పుట్టినరోజు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు, తెదేపా యువ నాయకులు, మాగుంట రాఘవరెడ్డి పుట్టినరోజు వేడుకలు మాగుంట అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా బెజవాడ సురేష్ రెడ్డి హాజరై రాంనగర్ 2వ లైనులోని మాగుంట కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అభిమానులు రాఘవరెడ్డి గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మొదట, బైపాస్ రోడ్డులోని సమతా వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని నాలుగు అన్నా కాంటీన్లలో సొంత నిధులతో పేదలకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో బెల్లం సత్యనారాయణ, తాతా ప్రసాదు, కుప్పా రంగనాయకులు, పాలపర్తి శ్రీనారెడ్డి, యత్తపు కొండారెడ్డి, దివి రమేష్, వాకా సంజీవరెడ్డి, కందే శ్రీనివాసారావు, ఉలవ గోపి, అయినాబత్తిన కృష్ణారావు (కిట్టు), ఆత్మకూరి బ్రహ్మయ్య, ఏ.వి.రమణారెడ్డి, తాతా కన్నా, వి.సి.రెడ్డి, ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, కాకుమాను సాగర్,





కొర్రపాటి శ్రీనివాసరావు, బలగాని కోటేశ్వరరావు, వి.సి.రెడ్డి, యత్తపు కాశిరెడ్డి, కొసనా గురుబ్రహ్మం, షేక్ అన్సర్ బాషా, వీరవల్లి వీరశేఖర్, అంబటి వెంకటేశ్వరరెడ్డి, కాకుమాను కుమార్, కళ్యాణ్ చక్రవర్తి, బి.రామకృష్ణ, కైపు రమణారెడ్డి, నాదెండ్ల సుధాకర్, పెదమల్లు ప్రసాద్, మురికిపూడి సుధాకర్, మిట్టా కోటిరెడ్డి, కుమారి అనిలాకుమారి, సింగర్ నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

### గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో వేడుకలు

దర్శి, మేజర్‌న్యూస్: ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి జన్మదిన వేడుకలను దర్శిలో ఘనంగా నిర్వహించారు. దర్శి లోని టిడిపి కార్యాలయంలో దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హెూదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కౌన్సిలర్లు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### గుంటి గంగమ్మ ఆలయంలో పూజలు

యువ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త మాగుంట రాఘవరెడ్డి పుట్టినరోజు సందర్భంగా తాళ్లూరు మండలంలోని గుంటి గంగమ్మ ఆలయంలో కాశిరెడ్డి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ పూజల్లో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






## నిర్లక్ష్యంగా ఉంటే కుదరదు

పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు అన్నారు. ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉన్నా ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టిన ఏజెన్సీలకి, పర్యవేక్షణ బాధ్యతలు చూస్తున్న అధికారులకు స్పందన లేకపోతే ఎలా అని మంత్రి రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసిన గత ప్రభుత్వం మాదిరి ఇప్పుడు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కుదరదు అన్నారు. మొద్దు నిద్ర వీడనాడాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి ఫీడర్ కెనాల్ మొత్తం 19వేల మీటర్ల పొడవులో 12 వేల మీటర్ల పొడవు లైనింగ్ పూర్తయింది అన్నారు. మిగిలిన ఏడు వేల మీటర్ల లైనింగ్ పూర్తి కి నెలకు 600 మీటర్లు వంతున చేస్తే గాని నిర్దేశిత గడువు 2026 కల్లా పూర్తి కాదన్నారు. అలాగే జంట సొరంగాల్లో లైనింగు, బెంచింగ్ తదితర అన్ని పనులు ప్రారంభించేందుకు, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేం దుకు ఏర్పాట్లు చేయాలని ఏజెన్సీని, అధికారులను ఆదేశించారు. రూ. 456 కోట్లతో చేపట్టే ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ఈ నెలలోనే ప్రారంభించి, వచ్చే సీజనకు పూర్తి చేయమని నొక్కి చెప్పారు. వెలిగొండ మనందరి హయాములో పూర్తయితే ప్రకాశం జిల్లా ప్రజలకు మనం ఎంతో మేలు చేసిన సంతృప్తి ఎల్లవేళలా ఉంటుందనని మంత్రి చెప్పారు. ఈ కార్యక్ర మంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, యర్రగొండు పాలెం టీడీపీ ఇంచార్జ్ ఏరిక్షన్ బాబు, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ సిఈ శ్యాం ప్రసాద్, ఎస్ఈ అబుతాలేం, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.






## బిపిఎస్ జీవో విడుదల

### ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచన

### ఈపాటికే అక్రమ కట్టడాల మీద చర్యలకు ఉపక్రమించిన ఓఎంసి

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బిపిఎస్)కు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. అనధికారిక కట్టడాలను క్రమబద్ధీకరించుకునేందుకు అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జివోఎంస్ నెం 225ను బుధవారం విడుదల చేసింది. ఈ ఏడాది ఆగష్టు 31వ లోపు ప్లాన్ లేకుండా కట్టిన కట్టడాలు, ప్లాన్ ఉండి, ప్లాన్‌కు విరుద్ధంగా కట్టిన కట్టడాలు ఏమైనా ఉంటే వాటిని క్రమబద్ధీకరిస్తారు. అనధికారిక కట్టడాలు చేసిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. దరఖాస్తు చేసుకోవడానికి 120 రోజులు గడువు ఇచ్చింది. దరఖాస్తు ఫీజు రూ.10వేలుగా నిర్ణయించారు. దరఖాస్తుదారులు ఎల్‌టిపిల వద్ద ఆన్‌లైన్ చేసుకోవాలని సూచించారు. గతంలో ఉన్న బిపిఎస్‌లో చిన్న చిన్న సవరణలు చేస్తూ ప్రభుత్వం కొత్త జీఓ విడుదల చేసింది. 120 రోజులలోపు దరఖాస్తు చేసుకోని అక్రమ కట్టడాలను రానున్న రోజుల్లో అధికారులు తొలగిస్తారు. ఈ ఏడాది మార్చి 31 తరువాత కట్టిన అక్రమ కట్టడాల మీద ఈపాటికే నగరపాలక సంస్థ అధికారులు చర్యలు ప్రారంభించారు. గత రెండు రోజులుగా ప్లాన్ లేకుండా నిర్మిస్తున్న కట్టడాలు, ప్లాన్‌కు విరుద్ధంగా ఉన్న కట్టడాలను అధికారులు తొలగిస్తున్నారు. ఆగష్టు 31 తరువాత కట్టిన అక్రమ కట్టడాలమీద చర్యలను కొనసాగిస్తామని కార్పొరేషన్ అసిస్టెంట్ సిటిప్లానర్ సుధాకర్ తెలిపారు. ఆగష్టు 31లోపు నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారు వెంటనే బిపిఎస్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇక బిపిఎస్ జీఓ విడుదల పట్ల బిల్డర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంకోవైపు ఈ స్కీం ద్వారా నగరపాలక సంస్థకు కూడా భారీగానే ఆదాయం రానుంది.



## ముష్టగంగవరం, తంగిరాల మధ్య బయటపడిన రాతి శిలలు

సూర్యప్రతినిధి, ఒంగోలు

కురిచేడు మండలంలోని ఆవులమంద పంచాయతీ పరిధి ముష్టగంగవరం - తంగిరాల గ్రామాల మధ్య వాగులో శివలింగం, నంది రాతిశిలలు బుధవారం బటయపడ్డాయి. మొంథా తుపాను బీభత్సం తరువాత వాగులో శుభ్రం చేస్తుండగా బయటపడినట్టు గ్రామస్తులు తెలిపారు. వీటిని చూసేందుకు గ్రామస్తులు తరలివచ్చి పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, యువత, పిల్లలు సమిష్టిగా అర్చనలు చేశారు.

నంది విగ్రహం, శివలింగానికి పుష్పాభిషేకాలు



# అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు వద్దు: డిఎస్పీ



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రజల భద్రత శాంతిభద్రతల దృష్ట్యా రేపల్లె సబ్ డివిజన్ పరిధిలో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు హెచ్చరించారు. బుధవారం డీఎస్పీ శ్రీనివాసరావు విలేకరులతో మాట్లాడుతూ అనుమ తులు లేకుండా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. పోలీసు నిభంధనలు పాటించకుండా కులాలను మతాలను పార్టీలను రెచ్చగొట్టే విధంగా ర్యాలీలు నిర్వహించిన సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన అట్టి వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. డీజే లు ఉపయోగిస్తే డీజే యజమానులపై, కార్యక్ర మం నిర్వాహకులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని డీజే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఎన్విరాన్మెంట్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని అన్నారు. పండుగలు, సాంప్రదాయ ఉత్సవాలు జరిగేటప్పుడు ప్రభల, డాన్స్ ప్రోగ్రామ్ లంటు అశ్లీల నృత్యాలు, అసభ్యకరమైన డాన్సులు ప్రదర్శిస్తే ఇలాంటి వాటికి పాల్పడే వారిపై నిర్వాహకులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీజే ల వినియోగం వల్ల, మద్యం మత్తులో డాన్సులు నిర్వహించడం వల్ల గ్రామాలు పల్లెల్లో అశాంతి వాతావరణం, అలజడి వాతావరణం ఏర్పడుతుందని తద్వారా వర్గాల మధ్య గొడవలు, విభేదాలు ఏర్పడే అవకాశం ఉందని డి.ఎస్.పి తెలిపారు. యువత అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి సంఘటనల్లో చాలా మంది యువత కేసుల్లో చిక్కుకుంటున్నారని భవిష్యత్తులో ఉద్యోగాలు పొందే విషయం విదేశాలకు వెళ్లే విషయంలో పోలీసుల నుండి అభ్యంతరాలు వస్తాయని తెలిపారు. మైకులను ఉపయోగించడానికి పోలీసుల అనుమతి తీసుకోవాలని అనుమతి ఉన్నప్పుడే మైకులు వినియోగించాలని అది కూడా నిర్ణీతమైన శబ్దాన్ని పెట్టుకోవాలి నిర్దేశమైన సమయంలో కార్యక్రమం ముగించుకోవాలి అన్నారు.



## పిపిపి విధానం ద్వారా పేదలకు వైద్యం దూరం

రేపల్లె, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం పిపిపి విధానం ద్వారా పేదలకు వైద్యం దూరం చేయవద్దని రాష్ట్ర ఎస్టీ సెల్ జాయింట్ సెక్రటరీ సజ్జా పద్మావతి కోరారు. బుధవారం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం నియోజకవర్గ ఇంచార్జ్ గణేష్ ఆధ్వర్యంలో స్థానిక ఏడవ వార్డులో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యశాలలు చాలా అవసరం అని అవి లేకపోతే కార్పొరేట్ వైద్యశాలల్లో వైద్యం చేయించుకునే స్తోమత లేక ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితులు ఏర్పడతాయని కూటమి ప్రభుత్వం పేద ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని పిపిపి విధానం విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీలు చిత్రాల ఓబేద్ ,చిమట బాలాజీ, రాష్ట్ర నాయకులు వీరేంద్ర, బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు కౌన్సిలర్ దలవాద శ్రీనివాస రావు, జిల్లా నాయకులు నీల నాంచారయ్య , రేపల్లె నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు వీసం నాగలక్ష్మి , రేపల్లె నియోజకవర్గం ఆర్.టి.ఐ విభాగం అధ్యక్షురాలు చందోలు నాగలక్ష్మి, రేపల్లె పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల రాజు పాల్ , 26వ వార్డు ఇంచార్జ్ అబ్దుల్ కుదుస్ , 21వ వార్డు ఇంచార్జ షేక్ ఖాదర్, 27 వార్డ్ ఇంచార్జ్ షేక్ గౌస్, మహిళా నాయకులు ఏడవ వార్డు నాయకులు మద్దుల నాగాంజనేయులు, నాగేశ్వరావు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్యక్రమాలు చేయండి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం లోని 20 గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమలను విరివిరిగా చేస్తూ ఉండాలని ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం పంచాయతీ ఎంబిరాజు పాలెంలో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమంను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ వర్షాల వలన నిల్వ ఉన్న నీరును తొలగించి బీచింగ్ ను చల్లాలన్నారు.దోమల నివారణకు సాయంత్రం సమయాలలో పాగింగ్ చేయాలని పంచాయతీ అధికారులకు సూచించారు. క్లోరినేషన్ చేసిన రక్షిత మంచినీటి ని ప్రజలు తాగే విధంగా అధికారులు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి విజయశ్రీ,ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో పేదలకు వైద్యం దూరం



రేపల్లె, మేజర్‌న్యూస్: పేద ప్రజలకు వైద్యంతోపాటు పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వైఎస్ఆర్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ ఆరోపించారు. బుధవారం కూటమి ప్రభుత్వం పిపిపి పద్ధతి ద్వారా నూతన మెడికల్ కాలేజీస్ ను ప్రైవేటుపరం చేయటాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆ పార్టీ అధినాయకుడు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు పట్టణంలో పోలీసుల నిబంధనల మేరకు ర్యాలీగా వచ్చి బస్టాండ్ సెంటర్లో గల మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ పేదలను వైద్య విద్యకు దూరం చేస్తూ వారికి ఉచిత వైద్యాన్ని అందించకుండా ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పి పేద ప్రజలకు వైద్యాన్ని దూరం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు ఈ దురాగతాన్ని గమనించి పిపిపి విధానానికి వ్యతిరేకంగా పార్టీతో కలిసి ఉద్యమానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సభ్యులు బొర్రా లక్ష్మి శ్రీనివాసరావు, పట్టణ మండల వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు కరేటి శేషగిరి, మేడికొండ అనిల్, కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావురాష్ట్ర జాయింట్ సెక్రటరీలు చిత్రాల ఓబెద్,చిమటా బాలాజీ, రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీ గోపి, రాష్ట్ర ఎస్టీ సెల్ జాయింట్ సెక్రెటరీ పద్మ, రాష్ట్ర పెన్షన్ విభాగం జాయింట్ సెక్రెటరీ సూరి, బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, కాటూరి శివ, మండలాల పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధి కూలీలు ఈకెవైసి పూర్తి చేయాలి: ఎంపిడిఒ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు ఈకెవైసి త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపిడిఓ ప్రతాప్ రెడ్డి ఉపాధి సిబ్బందికి సూచించారు. బుధవారం స్థానిక ఉపాధి కార్యాలయంలో సాంకేతిక, క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధికూలీలకు సంబందించి ఫిబ్రవరి నెలకు ముందు పెండింగులో ఉన్న బిల్లులు చెల్లింపుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించిన తరువాత మార్చినెల నుండి జరిగిన పనులకు బిల్లులు పెట్టాలని అదేవిధంగా గ్రామాల్లో నూరు శాతం ఉపాధి కూలీల ఈకెవైసి పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రతాప్ రెడ్డి, ఏపీఓ సుబ్బారావు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకాశం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు




కందుకూరు, మేజర్‌న్యూస్: చెన్నైలోని ప్రముఖ సంస్థ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల, కందుకూరు విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో 30మంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను సాధించి కళాశాలకు గౌరవం తీసుకువచ్చారు. మూడు దశల కఠినమైన ఎంపిక ప్రక్రియ అప్టిట్యూడ్ టెస్ట్, టెక్నికల్ ఇంటర్వ్యూ, హెచ్.ఆర్ రౌండ్లలో విద్యార్థులు తమ సాంకేతిక జ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యం, ఆత్మవిశ్వాసంతో ప్రతిభ చూపారు. ఎంపికైన వారికి సంవత్సరానికి ?3 లక్షల ప్యాకేజ్ ప్రకటించగా, ఈ నియామకాన్ని సంస్థ హెచ్.ఆర్లు శబనేశ్, రుబేశ్ సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా.కె.విజయ్ మాట్లాడుతూ మా విద్యార్థులు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. వారి విజయమే మా కళాశాల ప్రతిష్టను నిలబెట్టే బలం. ఈ ఫలితం నాణ్యమైన బోధనకు నిదర్శనం అని తెలిపారు. ప్రిన్సిపాల్ డా.రవి కుమార్ మాట్లాడుతూ ఈ అద్భుత ఫలితానికి విద్యార్థుల కృషి, ఫ్యాకల్టీ మార్గదర్శకత్వం, ప్లేస్‌మెంట్ టీమ్ శ్రమ కారణం. ఇది విద్యార్థుల కెరీర్‌లో బలమైన ఆరంభం అవుతుంది అన్నారు. ఈ విజయవంతమైన డ్రైవ్‌ను అకాడమిక్ ఇన్‌చార్జ్ మీరావలి, డా.విక్రమ్, సాహిత్య, సుమలత, భరద్వాజ్ సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు.



## దూడలకు అందాల పోటీలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఉచిత పశువైద్య శిబిరాన్ని సద్వినియోగపరుచుకోవాలని రేపల్లె పశు వైద్య అధికారి (ఏడి) నాంచారయ్య సూచించారు. ఈ సందర్భంగా బుధవారం మండలములోని కల్లిపాలెం గ్రామంలో పశు సమర్ధత శాఖ ,రాష్ట్ర గోకుల మిషన్ సహకారంతో ఏ పి ఎల్ ఓ ఏ ఆధ్వర్యంలో మేలు జాతి లేగ దూడల అందాల పోటీలు మరియు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి డాక్టర్ నాంచారయ్య ఏడి వెటర్నరీ ముఖ్యఅతిథిగా హాజరైయారు. డాక్టర్ చలపతి, డాక్టర్ ఎస్ కే. కరిమలా, డాక్టర్ ఏ. ప్రవీణ్, డాక్టర్ హేమ ప్రియ, కూచినపూడి వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేశ్వరరావు (డివిఆర్), సంఘం డైరీ సభ్యులు సాంబశివరావు, శ్రీ సత్య సాయి బాబా సమితి నుండి శ్రీనివాసరావు పాల్గొన్నారు. కల్లి పాలెం లోని శిబిరానికి కావాల్సిన మందులను డాక్టర్ పున్నాయా శాస్త్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దూడల అందాల పోటీలకి 72 దూడలు హాజరైనవి. 50 గేదెలకు గర్భకోశ చికిత్స అందించారు. 72 దూడలకు పురుగు మందులు అందించారు. ఈ సందర్భంగా ఏడి నాంచారయ్య మాట్లాడుతూ దూడల యొక్క పోషణ గురించి మేలుకవలను వివరించారు . సకాలంలో పురుగుమందులు వేయించి టీకాలు వేయించి రెండు పూటల పాలను దూడలకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి రైతుకు ప్రోత్సాహక బహుమతులు అందించారు.

## నేడు టిడిపి కమిటీల ప్రమాణ స్వీకారం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆశీస్సులతో పుల్లలచెరువు మండలంలో నూతనంగా నియమి తులైన మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు, ప్రధాన కార్యదర్శి శనగ వెంకటేశ్వర రెడ్డి, అలాగే మండల కమిటీ, గ్రామ కమిటీలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జి కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం ఉదయం 10 గంటలకు యర్రగొండపాలెం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఘనంగా జరుగనుంది. ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు హాజరై నూతన కమిటీలను ఆశీర్వదించనున్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు పోట్ల గోవిందు, మండలంలోని అన్ని గ్రామ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## 14 నుంచి 20 వరకు గ్రంథాల వారోత్సవాలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈ నెల 14వ తేదీన నుంచి 20వ తేదీ వరకు గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంధాలయ పాలకురాలు లక్ష్మీనరసమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వారం రోజులు విద్యార్థులచే వ్యాసరచన, క్విజ్ పోటీలు తెలుగు భాషా దినోత్సవం లాంటి కార్యక్రమాలు ఈ వారం రోజులు నిర్వహించి 20వ తేదీన ముగింపు రోజున ఈ ఆట పోటీల పేరు పొందిన విద్యార్థులకు బహుమతులు మండల పరిషత్ అధ్యక్షురాలు బెల్లం నిర్మల సత్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేస్తారని గ్రంధాలయ పాలకురాలు లక్ష్మీనరసమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని ఈ వారోత్సవాలకు విజయవంతంగా చేపట్టాలని గ్రంథాలయాల ఉపయోగాలు గురించి తెలుసుకోవాలని మరోసారి గుర్తు చేశారు.

సూర్య
www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ పట్ల వైసిపి నిరసన

మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చంద్రబాబు సర్కార్ ప్రభుత్వమెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయుటకు నిరసనగా మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రథసారథి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ ఇంచార్జీ అన్నా రాంబాబు, ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు వైఎస్ఆర్ సీపీ పార్లమెంట్ పరిశీలకులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వేలాదిమంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి మార్కాపురం నియోజకవర్గ కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ వారికి మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## స్పందన ఫౌండేషన్ ఛార్జింగ్ వీల్ చైర్ బహుకరణ

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు గ్రామం ఎస్సీ పాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయరామిరెడ్డి చూపిన మానవతా హృదయం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. అదే పాఠశాలలో స్వీపర్‌గా పనిచేస్తున్న రావూరి దానమ్మ భర్త రావూరి యేసోబు పుట్టుకతోనే వికలాంగుడై నడవడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న జయరామిరెడ్డి మంచి మనసుతో చీరాలకు చెందిన తన స్నేహితుడు శ్రీనివాసరావును సంప్రదించగా ఆయన చొరవతో అమెరికాలో ఉద్యోగ రీత్యా ఉన్న దాత కూనం అంజిరెడ్డి సహకారంతో 'స్పందన ఫౌండేషన్' ద్వారా దాదాపు రూ.30వేలు విలువైన ఛార్జింగ్ వీల్ చైర్‌ను అందించే ఏర్పాట్లు చేశారు.కూనం అంజిరెడ్డి సేవా దృక్పథంతో పేదలకు సహాయం చేయాలని ఒక మంచి ఆలోచనతో స్పందన ఫౌండేషన్‌ను స్థాపించి, ఆ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే ఎన్నో పేద కుటుంబాలకు సాయం అందించారు. ఆ సేవా కార్యక్రమాల పరంపరలో భాగంగా ఈసారి యేసోబుకు కూడా ఛార్జింగ్ వీల్ చైర్‌ను బహుకరించడం జరిగింది. చీరాల నుండి తమ సొంత వ్యయంతో వీల్ చైర్‌ను పుల్లలచెరువుకు తీసుకువచ్చి బుధవారం ప్రధానోపాధ్యాయుడు జయరామిరెడ్డి చేతులమీదుగా యేసోబుకు బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, పాఠశాల సిబ్బంది స్పందన ఫౌండేషన్ సేవను ప్రశంసిస్తూ ఇలాంటి దాతృత్వం సమాజానికి ఆదర్శం అంటూ అభినందనలు తెలిపారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అద్దంకిలో నిరసన ర్యాలీ బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాధవరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరే శ్యామల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వైయస్ఆర్ సీపీ ప్రజా ఉద్యమం కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమం పట్టణంలోని భవాని సెంటర్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కార్యాలయంలోని డిప్యూటీ ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ హోదాలలో ఉన్న వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపండి







కొమరోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించటాన్ని వెంటనే ఆపాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం స్థానిక గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ ర్యాలీతో తాసిల్దార్ కార్యాలయంకు చేరి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 2019-24 సంవత్సరాల మధ్య కాలం లో కేంద్ర ప్రభుత్వ అనుమతితో రాష్ట్ర ప్రజల ఆరోగ్య రక్షణ కొరకు పేద విద్యార్థులకు ఎంబిబిఎస్ సీట్లు అవకాశం కల్పించే దానికోసం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని ప్రయత్నాన్ని ఆపాలని ప్రజా ఆరోగ్య వ్యవస్థను కాపాడే ఉద్దేశంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రస్థాయిలో అన్ని కేంద్రాలలో ప్రజా ఉద్యమాన్ని నిర్వహించి కోటి సంతకాల సేకరణతో గవర్నర్ను కలసి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటుకరణను ఆపే విధంగా చర్యలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని తెలియజేశారు. అందులో భాగంగానే నియోజకవర్గ స్థాయిలో అన్ని మండల కేంద్రాల నుండి ఎంపీపీలు జెడ్పిటిసిలు ప్రజాప్రతినిధులు వైయస్సార్సీపి కార్యకర్తలు ప్రజలతో కలసి ప్రజా ఉద్యమ ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేస్తూ కొమరంలోని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్‌కు వినతి పత్రాలు సమర్పించి తద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు రమణారెడ్డి స్థానిక జడ్పిటిసి వెంకట నాయుడు, సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరి, వైసీపీ మండల అధ్యక్షుడు రవికుమార్, జిల్లా మహిళా నాయకురాలు శిరీష, బేస్తవారిపేట ఎంపీపీ ఓ.సూరారెడ్డి, జడ్పిటిసి వెంకటరాజు, రాచర్ల జడ్పిటిసి శ్రీరంగం, సిఆర్ఐ మురళి, అర్ధవీడు ఎంపీపీ వెంకట్రావు, మాజీ ఎంపీపీ రవి, మండల అధ్యక్షుడు రంగారెడ్డి, స్థానిక ఎంపీటీసీలు మౌలాలి, తిరుపతి రాజు,సుభాని, నాయకులు రమణారెడ్డి, సుభాని ఆయా గ్రామాల నుండి వచ్చిన సర్పంచ్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, నినాదాలతో నిరసన తెలిపి ఫ్ల కార్డులు ప్రదర్శించి,స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద వినతిపత్రాన్ని

## వైసిపి నిరసనకు భారీగా తరలిన నాయకులు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి విధానం ద్వారా కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేసి ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యాన్ని దూరం చేసి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే కూటమి ప్రభుత్వ దుర్మార్గమైన నిర్ణయానికి వ్యతిరేకంగా బుధవారం పర్చూరు నియోజకవర్గ వైయస్ఆర్ సిపి బాద్యులు గాదె మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పర్చూరు లో నిర్వహించిన నిరసన కార్యక్రమనికి చిన్నగంజాం మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మున్నం వెంకట నాగేశ్వర రెడ్డి, కొల్లా సుబ్బారావు చౌదరి,మండల ఉపాధ్యక్షులు మేడికొండ సునీల్,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొల్లాటి ఏడుకొండలు, బాపట్ల ఆర్టిఐ వింగ్ అధ్యక్షులు కాటుకూరి బాబురావు, బాపట్ల జిల్లా బిసి సెల్ కార్యదర్శి కొండూరి గోవింద్, పర్చూరు నియోజకవర్గ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ వింగ్ అధ్యక్షులు మార్కాపురం వెంకట రామారావు, కొత్తపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు గుమ్మడి ఉమా శంకర్ రెడ్డి, మండల కార్యదర్శి ఆసోది సూర్యనారాయణ రెడ్డి, చిన్నగంజాం టౌన్ అధ్యక్షులు పఠాన్ సైదా, పెద్దపల్లిపాలెం కన్వీనర్ శేరు రాజు, మండల లీగల్ సెల్ అధ్యక్షులు షేక్ మహమ్మద్, మున్నం చిన్న నాగేశ్వర్ రెడ్డి, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ బాబు, బొంబాయి శ్రీను, యెరిచర్ల బర్నబా, వాటంబీటి బసవయ్య, సుభాష్,వాటుపల్లి రాములు, హబీబుల్లా పంతులు, మూలగాని నాగిరెడ్డి, ఆట్ల పోతురాజు, కంసాని శ్రీనివాసరెడ్డి, మీసాల రవి, కరీముల్లా, షేక్ గఫూర్, చిన్న బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణంలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణ పరిధిలోని 11 వ వార్డు ప్యాడిసన్ పేట లే-అవుట్ నందు నిర్మాణంలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం కమీషనర్ జి.రఘునాథ రెడ్డి పరిశీలించారు. శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఇచ్చిన సూచనలను అనుసరించి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అలాగుననే నిర్మాణం నాణ్యతలో ఎటువంటి రాజీ వద్దని కాంట్రాక్టర్ కి సూచించారు. 23వ వార్డులోని వివేకానంద కాలనీ మునిసిపల్ పార్కును ఆయన పరిశీలించారు, సుందరీకరణ పనుల పురోగతిని గురించి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యస్.యస్.అర్.కృష్ణారెడ్డి నీ అడిగి వివరాలు తెలుసుకున్నారు. మిగిలిన పనులను కూడా సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయాలని డి.ఈ ఆదేశించారు.



## ఎస్ జి ఎఫ్ సెలక్షన్స్‌కు జంపని పాఠశాల విద్యార్థిని

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఎస్ జి ఎఫ్ సెలెక్షన్స్‌లో అండర్ 14 లాంగ్ జంప్ విభాగములో వేమూరు మండలం జంపని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల విద్యార్థిని జి.తేజశ్రీ స్టేట్ కి సెలెక్ట్ అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే బదరి నారాయణ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఎంసి ఛైర్మన్ వి. విజయ బాబు మొమెంటో అందచేసి బాలికకు అభినందనలు తెలిపారు. కార్యక్రమములో బదరి నారాయణ,పిడి రాం బాబు, ఉపాధ్యాయులు భాగ్యమ్మ, మధుమయి పాల్గొన్నారు.





## బిర్సా ముండా 151వ జయంతి వేడుకలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం సూరేపల్లి వి.పి. అండ్.జి యస్.యం.ఉన్నత పాఠశాల, నందు మాన్యశ్రీ బిర్సా ముండా 151 జయంతి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి మోర్ల గౌతం బిర్సా ముండా వేషధారణ లో ఏకపాత్రాభినయం నిర్వహించడం జరిగినది.పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సాంప్రదాయ గిరిజన నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాస శర్మ, ఉపాధ్యాయులు కె.శ్యామ్ కుమారి,పి.శివ నాగులు,మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టిడిపి నియోజకవర్గ కమిటీల ప్రమాణస్వీకారం



బాపట్ల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నిక కాబడిన మండల,గ్రామ,క్లస్టర్, యూనిట్, బూత్,అనుభంద కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహించి సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు,బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ఏఎంసి చైర్మన్ ఘనస్వాగతం



పామూరు, మేజర్‌న్యూస్: పీసీపల్లి మండలంలోని లింగన్నపాలెంలో నూతన ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక హెలికాప్టర్‌లో లింగన్నపాలెం చేరుకున్న వేళ హెలిపాడ్ వద్ద కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ ఘనస్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేస్తూ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా పలకరించారు. అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రశంసనీయం అని గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధి రైతులకు కొత్త అవకాశాలను తెరుస్తోంది అని అభినందించారు.రైతు కుటుంబం నుంచి ఎదిగి నేలతుడిపాటి వ్యవసాయ నాయకుడిగా పేరు తెచ్చుకున్న యారవ రమా శ్రీనివాస్ ప్రజలతో మమేకమై, నిస్వార్థ సేవకు అంకితభావంతో పని చేస్తున్నారు. ఆయన సాదాసీదా నడవడి నిజాయితీ ప్రజల మనసుల్లో విశ్వాసం నింపింది.ప్రాంత అభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న పట్టుదల, రైతుల సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషి స్థానిక రాజకీయాల్లో ఆయనకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా యారవ రమా శ్రీనివాస్ నాయకత్వాన్ని అభినందించారు.



## నేను ఏ వ్యాపారం చేసినా నీతిగా నిజాయితీగా చేస్తా: ఎమ్మెల్యే వేగేసిన

బాపట్ల, మేజర్‌న్యూస్: మీడియాలో ప్రసారమవుతున్న వార్తలను చూశాను. విశాఖలోని గోమాంసం దొరికిన కోల్డ్ స్టోరేజ్ యజమాని సుబ్రహ్మణ్యం గుప్తా నా అనుచరుడు కాదు. బుధవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అతనితో పాటు కలిసి నేను షటిల్ ఆట ఆడుతూ ఉంటా.అంతమాత్రాన నా మనిషి అనడం, అతనిని మేమే కాపాడుతున్నాం అనడం ప్రతిపక్షాల దిగజారుడుతనానికి నిదర్శనం. గో మాంసం నిల్వ చేసిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నాకు ఆ వ్యాపారంలో భాగస్వామ్యం ఉందని ప్రచారం చేస్తున్నారు. నా వ్యాపారాలు నాకు ఉన్నాయి..అవి చూసుకుంటే చాలు. ఇంకొకరి వ్యాపారాల్లోకి వెళ్ళను.నేను ఏ వ్యాపారం చేసిన నీతిగా నిజాయితీగా ధర్మంగా చేస్తా.. తప్పు ఎప్పుడూ చేయను.



## అసత్య ప్రచారాలు ప్రసారం చేస్తున్న పత్రికను తగలబెట్టిన టిడిపి నాయకులు

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో బుధవారం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ బాపట్ల టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాస్ రావు సారధ్యంలో సాక్షి దినపత్రికను దగ్ధం చేస్తున్న రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు బాపట్ల పట్టణ టిడిపి పార్టీ .నాయకులు టిడిపి పార్టీ పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు , మందపాటి ఆంధ్రేయ, దుర్గాప్ర సాద్, చందు, సాధు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## రైతు సాధికార సంస్థ ఐదు రోజుల శిక్షణకు హాజరైన కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండల పరిధిలోని ముత్తయిపాలెం లో లోటస్ పాండ్ రిసార్ట్ లో రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ పై బుధవారం ఐదు రోజుల జిల్లాస్థాయి ఓరియంటేషన్ శిక్షణ తరగతుల కార్యక్రమానికి హాజరై ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్, బాపట్ల తహసీల్దార్ షాలిమ. సందర్భంగా ప్రోచర్ను ఆవిష్కరించారు. కార్యక్రమాలు సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐ మాకినేని శ్రీనివాసరావుకు ఘనసత్కారం




పామూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పామూరు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మాకినేని శ్రీనివాసరావును టిడిపి నాయకులు ఘనంగా సత్కరించారు. కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు బుధవారం సీఐ కార్యాలయానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి సీఐని అభినందించిన నేతలు, పామూరు ప్రాంతంలో శాంతి భద్రతలు కాపాడటంలో ప్రజలతో సమన్వయంగా పని చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సీఐ మాకినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ చట్టసువ్యవస్థ పరిరక్షణకు ప్రజల సహకారం అవసరం. ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ మా ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), యిర్రి కోటిరెడ్డి, పాలపర్తి రమణయ్య, మోరుబోయిన గిడ్డయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాజమాన్య పద్ధతులు పాటించాలి




సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రైతులు వేసిన పంటలకు తెగుళ్లనివారించి అధిక దిగుబడి సాధిం చడానికి యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ అధికారి పి.మధు బాబు అన్నారు. బుధవారం మండలం లోని అరివేముల, కొండబోయినపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ శనగపంట వేసుకునే రైతులకు విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు అదేవిధంగా రైతుసేవా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఈపంట నమోదు చేయించుకోవాలని తెలిపి కంది, మినుము, వరి పంటలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో మధుబాబు, ఏఇఓ పావలి శ్రీనివాసులు, సిబ్బంది రమేష్, రైతులు పాల్గొన్నారు.

## చందోలు పోలీస్ స్టేషన్‌లో రికార్డులు తనిఖీ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు పోలీస్ స్టేషన్ లో బుధవారం డి ఎస్ పి రామాంజనేయులు రికార్డులు తనిఖీనిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయనను పోలీస్ స్టేషన్ ఎస్ ఐ మర్రి వెంకట శివకుమార్ క్రోటన్ మొక్క అందజేసి సిబ్బందితో కలిసి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.డి ఎస్ పి రామాంజనేయులు సంవత్సర కాలంలో ఇక్కడి పరిణామాలు ఏ విధంగా ఉన్నాయో క్షుణ్ణంగా రికార్డులను పరిశీలన చేశారు.ప్రజల రక్షణ కోసం తీసుకుంటున్న జాగ్రత్తలు తెలుసుకున్నాం అన్నారు. నిత్యం రహదారి ప్రమాదాలు జరగకుండా తీసుకునే చర్యలు పై వివరణ కోరడం జరిగిందని తనిఖీల్లో చందోలు పోలీస్ స్టేషన్ఎస్ ఐ మర్రి శివకుమార్ పని తీరు విధి నిర్వహణ చాలా బాగుంది అన్నారు.మండల ప్రజలుఎస్సై పని తీరు పై అభినందనలు వెల్లువ తెలపటం ఒక శుభపరిణామం అన్నారు.

## మద్యం మత్తులో వాహనాలు నడిపిన 13 మందికి జరిమానా

దర్శి, మేజర్‌న్యూస్: మద్యం సేవించి వాహనాలు నడిపిన 13 మందికి జరిమాన విధించినట్లు ఎస్ఐ యం.మురళీ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 13 మందిని బుధవారం కోర్టులో హాజరు పరచగా జూనియర్ సివిల్ జడ్జ్ నిఖిత ఒక్కోరికి 10వేల రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని, వాహన చోదకులు ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని ఎస్ఐ మురళీ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని నడవాలని ఎస్ఐ మురళీ కోరారు.




## మానసిక వికలాంగులకు సౌకర్యాలు కల్పిస్తాం: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బుధవారం,బాపట్ల నగర మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రమును జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మానసిక వికలాంగుల యొక్క యోగక్షేమాలను, ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భవిత కేంద్రంలో వారికి అందించే వైద్య సేవలు, సిబ్బంది వివరాలు, అందుబాటులో గల పరికరముల గురించి ఆయన అధికారులను ఆరా తీశారు. నగర పురపాలక ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న భవిత కేంద్రంను త్వరలో పురపాలక ప్రాథమిక ఉన్నత పాఠశాలకు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. మానసిక వికలాంగులకు కావలసిన సౌకర్యాలను వారి తల్లిదండ్రులను అడిగి వెనువెంటనే వాటిని ఏర్పాటు చేయాలని ఆయన విద్యాశాఖ అధికారులకు సూచించారు. వారికి కావాల్సిన సౌకర్యాలను తెలుసుకొని డిఇఓ ద్వారా 24 గంటల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయంనకు ఈ ఆఫీస్ ద్వారా పంపాలని ఎంఈఓ ను ఆయన ఆదేశించారు. సౌకర్యాల కల్పనకు అయ్యే ఖర్చును సర్వ శిక్ష అభియాన్ నిధులనుండి వెచ్చించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, బాపట్ల మండల విద్యాధికారి నిరంజన్, ఐఇడి కోఆర్డినేటర్ జోష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలి

చీరాల, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలన్న నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం చీరాలలో ప్రజా ఉద్యమ ర్యాలీ నిర్వహించారు. చీరాల పట్టణంలోని ముక్కోణం పార్క్ సెంటర్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది.స్థానిక ముక్కోనపు పార్కు సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ బాబు మాట్లాడుతూ మెడికల్ విద్యను సామాన్య విద్యార్థులకు అందుబాటులో ఉంచడం ప్రభుత్వ బాధ్యతగా ఉండగా దానిని ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడం ప్రజా వ్యతిరేక చర్య అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ పరిశీలకులు మోదుగుల బసవపునారెడ్డి, చీరాల పట్టణ, మండలం, వేటపాలెం మండలం పార్టీ అధ్యక్షులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ర్యాలీ

బాపట్ల మేజర్ న్యూస్ దేశవ్యాప్తంగా విద్యారంగం వ్యాపారవేత్తల చేతుల్లోకి జారిపోతున్న ఈ కాలంలో ప్రజా వైద్య విద్యను కాపాడటానికి వివిధ రాజకీయ పార్టీలు విద్యార్థి సంఘాలు సామాజిక సంస్థలు ఒకే వేదిక పైకి వచ్చాయి. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో వైఎస్ఆర్సిపి, వామపక్షాల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద నుండి భారీ ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు. సందర్భంగా వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ పేతల విద్య వైద్యం ప్రైవేటీకరణ కారాదని, మెడికల్ కళాశాలను ప్రభుత్వ నిర్వహించేలా ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ వద్దు ప్రభుత్వమే నిర్వహించాలని, అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ సిపిఎం జై భీమ్ బీఎస్పీ వివిధ ప్రజా సంఘాలు చారువాక పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## ప్రైవేటు బస్సులపై విస్తృత తనిఖీలు

భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలి

బాపట్ల మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు



బాపట్ల మేజర్ న్యూస్ బాపట్లలో ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు బుధవారం విస్తృతంగా ప్రైవేటు బస్సులను తనిఖీ చేశారు. బాపట్ల నుంచి హైదరాబాద్, బెంగళూరు, విశాఖపట్నం వంటి పట్టణాలకు వెళ్లే పలు బస్సులపై ఈ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ప్రైవేటు బస్సులో ఎమర్జెన్సీ ద్వారం తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, అలాగే ప్రయాణికుల భద్రత కోసం ప్రతి కిటికీ పక్కన హేమర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి కిటికీ అద్దంపై అత్యవసర పరిస్థితుల్లో పగలగొట్టి బయటకు రాగలరనే సూచన స్పష్టంగా రాసి ఉంచాలని ఆయన ఆదేశించారు. ప్రమాదం సంభవించినప్పుడు బస్సు లోపల అలారం వెంటనే మోగేలా ఉండటాన్ని, ఇలాంటివన్నీ రెగ్యులర్‌గా తనిఖీ చేయాలన్నారు. అదేవిధంగా, బస్సులో అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఉపయోగించగల అగ్నిని ఆర్పే గ్యాస్ సిలిండర్ ఎప్పుడూ సిద్ధంగా ఉంచాలని డ్రైవర్లకు సూచనలు జారీ చేశారు. ప్రమాద సూచనలు గమనించిన వెంటనే ప్రయాణికులు డ్రైవర్‌ను అప్రమత్తం చేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రయాణికుల భద్రతను అగ్రప్రాధాన్యతగా భావించి బస్సు యాజమాన్యాలు, డ్రైవర్లు నిర్లక్ష్యం చేయరాదని రంగారావు హెచ్చరించారు.

## విద్యారంగ హామీల అమలులో కూటమి ఘోర విఫలం




ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒకటిన్నర సంవత్సర కాలం అయినప్పటికీ విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కె.భాస్కర్, ఎం. వినోద్ కుమార్‌లు ప్రభుత్వాన్ని విమర్శించారు. గత రెండు రోజుల నుంచి ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవనంలో జరుగుతున్న పిడిఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో భాగంగా మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో కే.భాస్కర్, ఎం.వినోద్ కుమార్ మాట్లాడుతూ అమలు చేయలేని అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తామంటూ గత ప్రభుత్వం తీసుకువచ్చిన విధానాలని అమలు చేస్తున్నారన్నారు. ప్రకాశం జిల్లాకే తలమానికంగా ఉన్న ఆంధ్రకేసరి యూనివర్సిటీ, ట్రిబుల్ ఐటీ సంస్థలకు 100 కోట్లు నిధులు కేటాయించి వాటి ని అభివృద్ధి చేయాలని రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా కేజీ నుంచి ఫీజీ వరకు విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. రాజశేఖర్, ఎం.సునీల్, ఎన్.మహర్షి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు రాజేష్, వీరేంద్ర ప్రసాద్, రాంబాబు, లోకేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగేశ్వర్, రమణ, అఖండ, వినోద్, సిసింద్రీ, తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

చిన్నగంజాం మేజర్ న్యూస్: మండలంలోని పాఠకులకు విస్తృత స్థాయిలో సేవలందిస్తున్న చిన్నగంజాం గ్రంథాలయంలో రేపటి నుండివారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాపాలకుడు అలహరి లక్ష్మీ నరశింహచార్యాలు తెలిపారు.ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ ఈ వారోత్సవాల్లో భాగంగా 14న గ్రంథాలయ వారోత్స వాలు ప్రారంభం, బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శనలు,పుస్తక పఠన ప్రముఖ్యత, 16న గ్రంథాలయ యోధులపై ప్రముఖుల నివాళులు, 17న కవిసమ్మేళనం,సందేహాలు,సేమినర్లు18న విద్యార్థులకు ప్రతిభా పోటీలు, ఆటల పోటీలు, 19న మహిళలకు పోటీలు ,అల్లికలు 20న అక్షరాస్యత వారోత్సవం, ముగింపు వేడుకలు,బహుమతుల ప్రదానం, నిర్వహిచనున్నట్లు తెలిపారు.

# జూనియర్ కాలేజీ వద్ద ఇంటర్ విద్యార్థుల ఆందోళన

అధిక ఫీజులు వసూలు చేస్తున్నారంటూ స్కూల్ వద్ద బైఠాయింపు

న్యాయం చేయాలని విద్యార్థులు డిమాండ్

డిఈఓ హామీతో నిరసన ఆందోళన విరమించిన విద్యార్థులు

విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్న తహసీల్దార్ గోపికృష్ణ



చీరాల మేజర్ న్యూస్: అధిక ఫీజుల పేరుతో ఇంటర్ విద్యార్థుల వద్ద ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ అధికంగా డబ్బులు వసూలు చేస్తూ ప్రశ్నించిన విద్యార్థుల పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విద్యార్థులు ఆరోపిస్తూ బుధవారం ఏపీ మోడల్ స్కూల్ వద్ద ఇంటర్ విద్యార్థులు బైఠాయించి ధర్నా నిర్వహించారు.కాగా అడ్మిషన్ ఫీజు రూ. 250 ఉంటే సుమారు 2500 వరకు ప్రతి విద్యార్థి వద్ద అక్రమంగా నగదును అధికంగా వేలకు వేలు వసూలు చేస్తూన్నారని విద్యార్థులు ఆరోపించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీరాల ఏపీ మోడల్ స్కూల్ ల్లో విద్యార్థులు ప్రైవేట్ హాస్టల్ తరహాలో ప్రిన్సిపల్ సరళ,వైస్ ప్రిన్సిపల్ ఇరువురు అధికంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.ఎగ్జామ్ ఫీజు రూ. 500 ఉండగా రూ.1000 రూపాయలు వసూలు చేస్తూన్నారు అన్నారు.ల్యాబ్ మెయింటెన్స్, వివిధ కారణాలతో విద్యార్థుల వద్ద డబ్బులు వసూలు చేస్తూ విద్యార్థుల ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అధిక ఫీజులు ఎందుకు వసూలు చేస్తున్నారు అంటే ప్రశ్నించిన విద్యార్థులపై కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తూ ప్రాక్టికల్స్‌లో మార్కులు తగ్గిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు విద్యార్థులు తమ దృష్టికి తెచ్చారన్నారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు ఏపీ మోడల్ స్కూల్‌లో జరుగుతున్న అన్యాయాలపై పూర్తి విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న డీఈవో పురుషోత్తం,మరియు తాసిల్దార్ గోపికృష్ణ స్కూల్ ప్రాంగణంలో చేరుకొని విద్యార్థులతో వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారులు, పోలీసులు విద్యార్థులకు న్యాయం చేస్తామని ధర్నా విరమించాలని కోరడంతో తాత్కాలికంగా నిరసన ధర్నాను విద్యార్థులు విరమించారు.

## జనగణన - 2027 ప్రీ-టెస్ట్‌ను పక్కాగా నిర్వహించాలి

రాష్ట్ర జనాభా గణన డైరెక్టర్ జె. నివాస్ ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనగణన-2027 ముందస్తు ప్రణాళికలో భాగంగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంపిక చేసిన పొదిలి నగర పంచాయతీ పరిధిలోని 7వ వార్డులు (13, 14, 15, 16, 17, 18, 20)లో నవంబర్ 10 నుండి 30 వరకు ప్రీ-టెస్ట్ మొదటి దశను పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర జనాభా గణన డైరెక్టర్ జె. నివాస్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లతో మాట్లాడుతూ సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన ఇళ్ల స్థితి, కుటుంబ యజమాని వివరాలు, అలాగే త్రాగునీరు, మురుగునీటి పారుదల, మరుగుదొడ్లు, వంటగది లభ్యత, రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కార్ వంటి సౌకర్యాలపై మొత్తం 34 ప్రశ్నలకు సంబంధించిన వివరాలు సేకరించబడతాయని తెలిపారు. సేకరించిన వివరాలను మొబైల్ యాప్‌లో ఖచ్చితంగా నమోదు చేయాలని ఆయన సూచించారు. వార్డు నం. 18 మరియు 20ల్లో ఎన్యూమరేటర్లు యాప్ ద్వారా భవనాల జియో-ట్యాగింగ్ విధానాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి, అవసరమైన సూచనలు అందించారు. అనంతరం, ప్రీ-టెస్ట్ ప్రాముఖ్యత జనగణన డేటా విలువపై ఆయన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ మాట్లాడుతూ జనగణనను ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని, అన్ని వివరాలను మొబైల్ యాప్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి, జనాభా గణన అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. శ్రీనివాసరావు, పొదిలి కమిషనర్, ఛార్జ్ ఆఫీసర్ కె.ఎల్.ఎన్. రెడ్డి, తహసీల్దార్ కృష్ణారెడ్డి, జనాభా గణన అధికారులు, అలాగే రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సూర్య శ్రీదివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష ఆధ్వర్యంలో ఒంగోలు భీమరాజు వీధిలోగల మున్సిపల్ ప్రైమరీ పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ అందించారు. ఈ సందర్భంగా సూర్య శ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రమైన మంచినీరు అందించుటకు ట్రస్టు ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామని తెలిపారు. మానవత సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ఈరోజు ఈ మున్సిపల్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు కలుషిత నీటి ద్వారా వ్యాధులు రాకుండా మంచినీరు అందించాలని ఉద్దేశంతో మానవత్వంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన ట్రస్ట్ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష, నంబూరి శ్రీరాములు, టీచర్ అడుసుమల్లి అనిత, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆలీబాబా, పివిఆర్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం. రాధిక, పాఠశాల సిబ్బంది షేక్ అన్వర్, ఎం. సంపూర్ణ. కొత్తపట్నం హైస్కూల్ మాస్ టీచర్ సిహెచ్ కోటేశ్వరరావు, విశ్రాంత తెలుగు టీచర్ నాగమల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.





## వైద్య కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచన విరమించుకోవాలని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ పరశీలకులు కదిరి బాబురావు అన్నారు. వైస్సార్సీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం విశాఖపట్నంలో వైసీపీ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం అవుతుందని ప్రైవేటీకరణను అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు.చంద్రబాబు ప్రభుత్వం నిర్వాకం వల్ల ఉచిత వైద్య సేవలు దూరమై పేద రోగులు, మెడికల్ సీట్లు కోల్పోయి విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వస్తుందన్నారు దీనిపై రాష్ట్ర ప్రజానీకం తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమం చేపట్టిందన్నారు.ఇకనైనా చంద్రబాబు ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపి జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు, ఎమ్మెల్సీ రవీంద్రబాబు, వైసీపి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపి జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు, ఎమ్మెల్సీ రవీంద్రబాబు, వైసీపి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.